RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 192 బుధవారం, నవంబర్ 19 2025, పేజీలు - 8 వెల : 3/-




# తెలంగాణను 3 ట్రిలియన్

# ఎకానమీగా మార్చడమే నా లక్ష్యం




**హైదరాబాద్, నవంబరు18:** ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం భారతదేశమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్ 2047 అనుగుణంగా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా దేశాన్ని తీర్చిదిద్దాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ని కోరారు.అనుమతులు వేగంగా జారీ చేయాలి..వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన అనుమతులు వేగంగా జారీ చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. (హైదరాబాద్)లో అర్బన్ డెవలప్‌మెంట్ మినిస్టర్స్ రీజనల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్, గోదావరి జలాల తరలింపు, మూసీ ప్రక్షాళనతో పాటు వివిధ అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని సూచించారు. రాబోయే ఏడాదిలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను హైదరాబాద్ నగరంలో తీసుకురావాలని ప్రణాళికలు వేస్తున్నామని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేయబోతున్నామని తెలిపారు. 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా, 2047 నాటికి మూడో ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దే లక్ష్యంతో తాము పనిచేస్తున్నామని చెప్పుకొచ్చారు. దేశ ఎకానమీలో 10 శాతం ఎకానమీని తెలంగాణ నుంచి అందించాలని భావిస్తున్నామని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి కృషిహైదరాబాద్ నగర అభివృద్ధితో పాటు తాము భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నామని తెలిపారు. రాష్ట్రంలో డ్రై పోర్టు ఏర్పాటు చేయాలనే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వివరించారు. తమ పోటీ ఇతర రాష్ట్రాల నగరాలతో కాదని.. తమ పోటీ సింగపూర్, టోక్యో, న్యూయార్క్ నగరాలతో ఉంటుందని.. ఇందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరమని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో కీలక ఒప్పందం.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ ఏర్పాటుకు కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ తో అవగాహన ఒప్పందాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కుదుర్చుకుంది. ఈ అవగాహన ఒప్పందంతో ప్రముఖ డిజిటల్ విశ్వవిద్యాలయం గా అభివృద్ధి చెందనుంది అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ. బోధన, అభ్యాసం, పరిశోధనలను మెరుగుపరచడానికి ఐడీఈఏ అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేస్తుంది. టెక్నాలజీ ద్వారా విద్యను అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అందించనుంది.

### అర్బన్ నక్సల్స్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్

# సంచలన వ్యాఖ్యలు



**సిరిసిల్ల, నవంబర్ 18:** అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో జల్సా చేస్తున్నారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. వారిని చూసి మోసపోవద్దంటూ ప్రజలకు ఆయన స్పష్టం చేశారు. మంగళవారం వేములవాడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారని అర్బన్ నక్సల్స్‌పై నిప్పులు చెరిగారు. వారి మాటలు నమ్మి అమాయక,పేద ప్రజలు తుపాకీ పట్టి అడవుల్లో తిండి తిప్పలు లేకుండా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల మరణాలకు అర్బన్ నక్సల్స్ కారకులని తెలిపారు. నక్సల్స్‌కు సపోర్ట్ చేసిన అర్బన్ నక్సల్స్ ద్రోహులని అభివర్ణించారు. తక్షణమే తుపాకీ వీడి జన జీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు. మరో 4 నెలల గడువు మాత్రమే ఉదంటూ ఈ సందర్భంగా మావోయిస్టులకు ఆయన గుర్తు చేశారు. వచ్చే మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ తూర్పు గోదావరి జిల్లాలోని రంప చోడవరం ఏజెన్సీ ప్రాంతంలో మంగళవారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. దీనిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, అగ్రనేత హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మరణించారు. వారి మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం రంప చోడవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంతో ఆ ప్రాంతంలో భారీగా పోలీసులను మోహరించారు.మరోవైపు 2026 మార్చి నెలాఖరు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆపరేషన్ కగార్‌ను తెరపైకి తీసుకు వచ్చి.. మావోయిస్టులు లక్ష్యంగా వారి ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా బలగాలతో కూంబింగ్ నిర్వహిస్తోంది. దాంతో వేలాది మంది మావోయిస్టులు మరణించారు. వందలాది మంది ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. భారీగా మావోయిస్టులను అరెస్ట్ చేశారు. మార్చి నెలాఖరు మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

## మోదీ కార్యక్రమంలో పాల్గొనడం

# ఆనందంగా ఉంది




**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఇటీవల కాలంలో తరచు ప్రశంసిస్తూ సొంత పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోసారి ప్రధానిపై ప్రశంసలు కురిపించారు. మంగళవారంనాడు రామ్‌నాథ్ గోయెంకా ఆరవ స్మారకోపన్యాస కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఆ కార్యక్రమానికి శశిథరూర్‌ను కూడా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రధాని పలు కీలక అంశాలను ప్రస్తావి చడం, ముఖ్యంగా దేశాభివృద్ధి కోసం నిరంతర కృషి సాగించాలని పిలుపునివ్వడం తనకు ఎంతగానో కదిలించిందని శశిథరూర్ తెలిపారు. తాను తీవ్ర జ్వరం, దగ్గుతో బాధపడుతున్నప్పటికీ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. మోదీ ప్రసంగంలోని అంశాలను ప్రస్తావిస్తూ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో శశిథరూర్ ఒక పోస్ట్ పెట్టారు.మెకాలే 200 సంవత్సరాల 'బానిస మనసత్వ' వారసత్వాన్ని తొలగించాలని ప్రధాని తన ప్రసంగంలో కీలకంగా పేర్కొన్నారు. భారతదేశ వారసత్వం, భాషలు, విజ్ఞాన వ్యవస్థలను పునరుద్ధరించేందుకు పదేళ్ల నేషనల్ మిషన్ కోసం విజ్ఞప్తి చేశారు. ఇండియాపై బలవంతంగా రుద్దిన బానిసత్వ ఆలోచనా విధానం నుంచి విముక్తికి మనమంతా సంకల్పబద్ధులం కావాలనీ, ఈ దిశగా రాబోయే పదేళ్లు చాలా కీలకమని పేర్కొన్నారు. ఈ విషయాన్ని శశిథరూర్ తన పోస్టులో వివరిస్తూ ప్రధానిపై ప్రశంసలు కురిపించారు. దేశంగా ఆర్థికంగా బలపడటం, ఈ దిశగా ప్రపంచానికి భారత్ ఒక మోడల్ కావడం ప్రధాని తన ప్రసంగంలో ప్రసంగించారని చెప్పారు. భారత్ నిర్మాణాత్మక అభివృద్ధి గురించి మాట్లాడారని అన్నారు. ఎప్పుడూ ఎలక్షన్ మోడ్‌లోనే ఉంటానని అందరూ తనను అంటారని తన ప్రసంగంలో మోదీ చెప్పిన విషయాన్ని శశిథరూర్ గుర్తుచేస్తూ.. ప్రజా సమస్యల విషయంలో ప్రధాని ఎప్పుడూ ఎమోషనల్ మోడ్‌లో ఉంటారని ప్రశంసించారు.మోదీని శశిథరూర్ ప్రశంసించడం ఇదే మొదటిసారి కాదు. ఆపరేషన్ సిందూర్ తర్వాత దౌత్యపరమైన కృషిలో భాగంగా కేంద్రం విదేశాలకు పంపిన ప్రతినిధి బృందంలో శశిథరూర్ ఉన్నారు. మోదీ దౌత్యపరమైన కృషిని శశిథరూర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దృఢమైన ప్రతిస్పందన చాటిచెప్పిందని కొనియాడారు. టారిఫ్‌లపై ట్రంప్‌తో జరిపిన అత్యున్నత స్థాయి సమావేశంలో మోదీ హుందాగా వ్యవహరించారని ప్రశంసించారు. అయితే, మోదీని ప్రశంసించిన ప్రతిసారీ కాంగ్రెస్ నేతల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆయన ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని నిలదీస్తున్నారు. శశిథరూర్ వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతమని, పార్టీకి ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ ప్రతినిధులు అంటున్నారు.

### ఆర్ఆర్‌బీ గ్రూప్-డీ ఎగ్జామ్

## షెడ్యూల్ విడుదల




**హైదరాబాద్:** రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్( గ్రూప్-డీ కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామ్ నూతన షెడ్యూల్వ్ దుదలైంది. సవరించిన షెడ్యూల్ ప్రకారం.. ఈ పరీక్షలను 2025 నవంబర్ 27 నుంచి 2026 జనవరి 16 వరకు నిర్వహించ నున్నారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ఆధారంగా. ఈ పరీక్షలు ఈ నెల 17 నుంచి ప్రారంభం కావాల్సి ఉంది. అయితే నియా మక ప్రక్రియకు సంబంధించిన కోర్టు కేసు కారణంగా వాయిదాపడింది. గత వారం కోర్టు ఉత్తర్వులు జారీచేసిన తర్వాత నూతన తేదీలను ఖరారు చేశారు.సిటీ స్లిప్ రేపే.. 4 రోజుల ముందు అడ్మిట్ కార్డ్స్.ఈ పరీక్షలకు సంబంధించి అభ్యర్థులు.. పరీక్ష రాయాల్సిన నగరం, తేదీవంటి ప్రాథమిక సమాచారాన్ని బుధవారం నుంచి అందుబాటులో ఉంచనున్నట్టు ఆర్ఆర్‌బీ ప్రకటించింది.

# పత్తి రైతుల సమస్యలు పరిష్కరించరా



**ఆదిలాబాద్, నవంబరు18:** పత్తి రైతుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విఫలం అయ్యారన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. పత్తి కొనుగోలులో ప్రైవేటు వ్యాపారులతో అధికారులు కుమ్మక్కు అయినట్లు కనిపిస్తోందని ఆరోపించారు. ఇవాళ(మంగళవారం) ఆదిలాబాద్ జిల్లాలో కేటీఆర్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు కేటీఆర్.ఈ నెల 21వ తేదీన ఆదిలాబాద్‌లో జరిగే అఖిలపక్షం ఆందోళనకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. పత్తిని పరోక్షంగా ప్రైవేటుకు అమ్మేలా అధికారులు చేస్తున్నారని.. దీని వల్ల అన్నదాతలు క్వింటాకు రూ. 1500 నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫింగర్ ప్రింట్ విధానంతో రైతన్నలని ఇబ్బంది పెట్టవద్దని కోరారు. తాము వస్తున్నామని తెలిసి ఫింగర్ ప్రింట్ విధానం ఆపేశారని విమర్శించారు. తాము అడిగితే ఎకరాకు 10క్వింటాళ్ల పత్తి కొంటామని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు కేటీఆర్.రాష్ట్ర వ్యవసాయ మంత్రికి రైతన్నలపై ప్రేమ ఉంటే (సోమవారం) జరిగిన తెలంగాణ కేబినెట్ సమావేశంలో స్పష్టమైన హామీ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 20వేలు ప్రకటించాలని సవాల్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో ఇక్కడి బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలు ఘోరంగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. నాణ్యమైన పత్తి తెలంగాణలో పండుతుంటే ప్రధానమంత్రి నరేంద్రమోదీ విదేశాల నుంచి దిగుమతికి ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడ ఉండే బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలు అన్నదాతల కోసం ఏం చేస్తున్నారో చెప్పాలని నిలదీశారు కేటీఆర్.

## ముంబై చేరిన ఢిల్లీ బ్లాస్ట్ దర్యాప్తు

### - ముగ్గురు అనుమానితుల అరెస్టు




**న్యూఢిల్లీ:** దేశరాజధాని ఢిల్లీలో ఇటీవల జరిగిన పేలుడు ఘటనలో 15 మంది మృతిచెందిన ఘటనపై విచారణ తాజాగా ముంబైకి చేరింది. ఈ ఘటనకు సంబంధించిన మూలాలు వివిధ రాష్ట్రాల్లో కనిపించడంతో సోదాలు, అరెస్టులు కొనసాగుతున్నాయి. తాజాగా సోషల్ మీడియా, ఇతర డిటిజల్ మాధ్యమాల ద్వారా ఈ కేసుతో సంబంధం కలిగిన వ్యక్తులను కనిపెట్టడంపై కేంద్ర ఏజెన్సీలు దృష్టిసారించినట్టు ముంబై పోలీసు వర్గాలు తెలిపాయి.ముంబైలోని వివిధ ప్రాంతాల్లో కేంద్ర ఏజెన్సీలు తాజాగా చేపట్టిన కోవర్ట్ ఆపరేషన్‌లో ముగ్గురు అనుమానితులను నిర్బంధంలోకి తీసుకున్నారు. ఈ ముగ్గురూ విద్యాధికులే కాకుండా ఉన్నత కుటుంబాల నుంచి వచ్చినట్టు తెలుస్తోంది. ముంబై పోలీసుల సాయం తీసుకుని దర్యాప్తు సంస్థలు ఈ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. నిర్బంధంలోకి తీసుకున్న అనుమానితులను తదుపరి విచారణ కోసం ఢిల్లీకి తరలించినట్టు తెలుస్తోంది.కాగా, ఈ కేసులో నిర్బంధంలోకి తీసుకున్న అనుమానితులు ప్రధాన నిందితుడితో ఒక నిర్దిష్ట మొబైల్ అప్లికేషన్ ద్వారా సంప్రదింపులు సాగించినట్టు పోలీసు వర్గాలు చెబుతున్నారు. కీలకమైన సమాచారాన్ని పంచుకునేందుకు వారు ఆ యాప్ వాడినట్టు అనుమానిస్తున్నారు. విచారణలో వెలుగుచూస్తున్న సమాచారం ఆధారంగా మహారాష్ట్రలోని వివిధ జిల్లాల్లో తుదుపరి గాలింపు చర్యలు ఉంటాయని చెబుతున్నారు.

## అందుకే మారేడుమిల్లికి

# వచ్చిన మావోయిస్టులు



**పాడేరు, నవంబర్ 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాతో పాటు పలువురు మావోయిస్టులు మృతి చెందారని అల్లూరు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు. మంగళవారం ఉదయం 6.30 నుంచి 7.30 గంటల మధ్య ఈ ఎన్‌కౌంటర్ జరిగిందని తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్ వివరాలను జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్.. ఏబీఎన్ ఆంధ్రజ్యోతికి వివరించారు. మరో ఐదుగురు మావోయిస్టులు ఘటనా స్థలం నుంచి తప్పించు కున్నారన్నారు. వారి కోసం కూంబింగ్ కొనసాగుతోందని చెప్పారు. మరణించిన మావోయిస్టు అగ్రనేత హిడ్మా 28 హింసాత్మక సంఘటనల్లో పాల్గొన్నారని వివరించారు. అతడిపై అనేక రివార్డులు ఉన్నాయని గుర్తు చేశారు. హిడ్మా కదలికలపై గత మూడు వారాలు నుంచే సమాచారం ఉందన్నారు.ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై పోలీసులు ఉక్కుపాదం మోపటం వల్ల ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి అటవీ ప్రాంతానికి వారు చేరుకున్నారన్నారు. మావోయిస్టుల ఉద్యమాలకు ప్రజాదరణ లేదని పేర్కొన్నారు. జనజీవనస్రవంతిలోకి రావాలంటూ ఈ సందర్భంగా మావోయిస్టులకు ఆయన పిలుపు నిచ్చారు. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామన్నారు. ఇప్పటికే మృతి చెందిన మావోయిస్టుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని చెప్పారు.

## ఐ బొమ్మ కేసులో సంచలన విషయాలు

# రంగంలోకి ఈడీ

**హైదరాబాద్, నవంబర్ 18:** 'ఐ బొమ్మ' కేసులోకి ఈడీ ఎంటర్ అవుతోంది. దీనికి సంబంధించి హైదరాబాద్ సీపీ కి ఈడీ లేఖ రాసింది. ఐ బొమ్మ కేస్‌లో మనీ లాండరింగ్ జరిగినట్టు ఈడీ అనుమానం వ్యక్తం చేస్తోంది. ఈ కేసు కి సంబంధించిన వివరాలు ఇవ్వాలని ఈడీ రాసిన లేఖలో పేర్కొంది. ఇప్పటికే యజమాని ఇమ్మడి రవి, అలియాస్ ఐబొమ్మ రవి బ్యాంక్ ఖాతా నుండి 3.5 కోట్లు ఫ్రీజ్ చేసిన పోలీసులు.. విదేశీ బ్యాంక్ అకౌంట్ల నుండి పెద్ద మొత్తంలో రవి ఖాతాకు నిధులు బదిలీ అయినట్టు భావిస్తున్నారు. నెలకు 15 లక్షలు రూపాయలు క్రిప్టో వాలెట్ నుండి రవి ఖాతాకు బదిలీ అయినట్టు తెలుస్తోంది. వీటిపై ఈడీ దర్యాప్తు చేయనుంది.




**ఐ బొమ్మ రవి రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు :-**

**ఐ బొమ్మ రవి నేరాన్ని అంగీకరించినట్లు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్న పోలీసులు**

**ఐ బొమ్మ, బప్పం టీవీ పేరు మీద 17 వెబ్సైట్లు నిర్వహించిన ఐబొమ్మ రవి**

**క్రిప్టో కరెన్సీ వాలెట్ నుంచి రవి ఎన్నారై ఖాతాలకు నగదు బదిలీ**

**ఐబొమ్మ రవిని పట్టించిన రెండు డొమైన్లు**

**ఒక డొమైన్ అమెరికాలో.. మరొక డొమైన్ అమీర్పేట్‌లో రిజిస్టర్ చేసిన రవి**

**విదేశీ పరసత్వం తీసుకున్న ఐ బొమ్మ రవి**

**దేశ డిజిటల్ భద్రతకు రవి ప్రమాదకరం**

**ఐ బొమ్మ రవి రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు వెల్లడి**

**పైరసీ ద్వారా కోట్ల రూపాయలు సంపాదించాడంటూ పేర్కొన్న పోలీసులు**

**17 వెబ్సైట్లు నిర్వహించిన ఐ బొమ్మ రవి**

**క్రిప్టో కరెన్సీ వాలెట్ నుంచి రవి ఎన్నారై ఖాతాకు నిధులు బదిలీ**

**ఐ బొమ్మకు, బెట్టింగ్ సైట్లకు మధ్య ట్రాఫిక్ డొమైన్లు ఏర్పాటు చేసినట్లు గుర్తింపు**

# సీతా ప్రయాణం కృష్ణతో సినిమా సక్సెస్ ఫుల్ తో

**- మరకత శివాలయంలో హీరోయిన్ రోజా భారతి ప్రత్యేక పూజలు**



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** సీతా ప్రయాణం కృష్ణతో సినిమా ఈనెల 14న థియేటర్లలో విడుదలై ప్రజాదరణ పొందడంతో నిర్మాత, ఖుషి టాకీస్ అధినేత, హీరోయిన్ రోజా భారతి శంకర్పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ మహిమగల బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో స్వామి వారికి మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. ఈ సందర్భంగా హీరోయిన్ మాట్లాడుతూ మరకత లింగేశ్వరుని ఆశీస్సులతో సినిమా సక్సెస్ ఫుల్ గా థియేటర్లలో ఆడుతుందని చెప్పారు. అనంతరం ఆలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు స్వామి, చైర్మన్ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ శేఖర్, అన్నదాన చైర్మన్ దర్శన్ గౌడ్, అర్చకులు ప్రమోద్, కమిటీ సభ్యులు గోపాల్.. హీరోయిన్ ను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.

# సీఎం నిధి నుండి చేయూత





**జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:**
బొల్లారం మున్సిపల్ ప్రాంతంలో వెంకట రెడ్డి నగర్ కాలనీకి చెందిన లింగం (వయస్సు 26 సంవత్సరాలు), రవి (వయస్సు 30 సంవత్సరాలు) నెల రోజుల క్రితం వాహనంపై వెళ్తుండగా కారు ఢీకొట్టడంతో వారికి కాళ్ళు ఫ్యాక్చర్ అయ్యాయి (కాళ్ళు విరిగాయి).రోజువారీ కూలీకి వెళితే గాని పొట్ట గడవని పేద కుటుంబానికి చెందిన వీరు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. ఈ చికిత్స కోసం మూడు లక్షల రూపాయలు ఖర్చయింది.లింగం తల్లి, బొల్లారం మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు, బీజేపీ నాయకులు ఆనంద్ కృష్ణారెడ్డి దగ్గరకు వచ్చి, “మా ఇద్దరు పిల్లలకు ఈ విధంగా జరిగింది, బాబు ఏదైనా సహాయం చేయమని” కోరగా.వెంటనే ఆనంద్ కృష్ణారెడ్డి వారి ఇంటి దగ్గరికి వెళ్లి, ఆ ఇద్దరినీ చూసి చలించి, “ప్రభుత్వంతో మాట్లాడి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి డబ్బులు మంజూరు చేయించే బాధ్యత నాది” అని చెప్పి వారికి హామీ ఇచ్చారు.

# శంకర్ పల్లి మున్సిపల్ కార్యాలయ సిబ్బందిచే మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** నిషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం శంకర్ పల్లి మున్సిపల్ కార్యాలయ సిబ్బంది సామూహికంగా మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి కాలంలో యువతలో మాదక ద్రవ్యాల వాడకం ఎక్కువ అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మహమ్మారిని సమూలంగా నిర్మూలించడానికి అందరూ కంకణ బద్ధులై ఉండాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు బాధకద్రవ్యాలకు అలవాటు కాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# నషాముక్త్ భారత్ మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి పౌరుడు బాధ్యత

**- జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన: సీఐ రంగా కృష్ణ**





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
మెదక్ జిల్లా తూప్రాన్ లో ఐసిడిఎస్ వారు పోలీస్ అధికారులతో నాశముక్త్ ఆంటీ డ్రగ్స్ పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని తూప్రాన్ పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు నిర్వహించిన ర్యాలీకి ముఖ్య అతిధిగా సిఐ రంగాకృష్ణ పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు, అనంతరం సిఐ రంగా కృష్ణ, మాట్లాడుతూ ఆంటీ గ్రగ్స్ మాదకద్రవ్యాల వినియోగం, రవాణా, అక్రమ విక్రయం వంటి కార్యకలాపాలు యువత భవిష్యత్తును దెబ్బతీసే తీవ్రమైన సమస్యలు అని పేర్కొంటూ, వాటిని అరికట్టడానికి పోలీసులు మరియు ప్రజలు కలిసి పనిచేయాల్సిన అవసరముందని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉంటానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తానని, సమాజంలో ఎవ్వరూ మాదకద్రవ్యాల బారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం అంకితభావంతో పనిచేస్తానని వాళ్లందరూ ప్రమాణం చేశారు. మాదకద్రవ్యాల ప్రభావం వ్యక్తిని మాత్రమే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని కూడా దెబ్బతీస్తుందని, అందుకే పోలీస్ వ్యవస్థతో పాటు ప్రతి పౌరుడు అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని ఆయన అన్నారు.యువతను డ్రగ్స్ ముప్పు నుండి రక్షించడం మొదటి అడుగు అని సిఐ రంగాకృష్ణ స్పష్టం చేశారు. మాదకద్రవ్యాలపై పోరాటం ఒక సామూహిక బాధ్యతగా తీసుకొని, కుటుంబాలు %-%విద్యాసంస్థలు%-%సమాజం కలిసి అవగాహన పెంపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పార్వతి సత్యనారాయణ,మున్సిపల్ కమిషనర్ పాతురి గణేష్ రెడ్డి,ఎస్ ఐ శివానందం, ఎస్ఐ 2 జ్యోతి, అంగన్వాడి సూపర్వైజర్ శివకుమారి, కాలేజ్ ప్రిన్సిపల్ ప్రభావతి, వైస్ ప్రిన్సిపల్ ప్రమీల, మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సంక్షేమమే టియూడబ్ల్యూజె లక్ష్యం





**- జిల్లా అధ్యక్షులు-శంకర్ దయాల్ చారి**

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
జర్నలిస్టుల సంక్షేమమే టియూడబ్ల్యూజె యూనియన్ (ఐజెయూ) లక్ష్యం అని యూనియన్ జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ల సంఘం యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా సోమవారం తూప్రాన్, మనోహరాబాద్ మండలాల జర్నలిస్టులకు యూనియన్ సభ్యత్వం ను అందచేశారు. స్థానిక టోల్ ప్లాజా వద్ద గల ఐబీ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అయన జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎల్లపుడు జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ పనిచేస్తుందని అన్నారు. అదేవిదంగా చిన్న శంకరం పేట్, చేగుంట, వెల్దుర్తి మండలాలలో జర్నలిస్టులకు యూనియన్ సభ్యత్వ నమోదును నిర్వహించారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు డిజె శర్మ, శ్రీధర్, అశోక్, రామాచారి, పూర్ణ రాజు, మరియు ఆయా మండలాల జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలంలో ప్రవేశించిన సిపిఐ ప్రచార జాత స్వాగతం పలికిన పలువురు సిపిఐ నాయకులు





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** సి.పి.ఐ ప్రచార జాత రంగారెడ్డి జిల్లాలోని శంకర్ పల్లి మండల కేంద్రానికి సోమవారం రాత్రి ప్రవేశించింది. జాతతోపాటు ప్రవేశించిన జాతీయ కార్యవర్గ సభ్యురాలు,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్ ) ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ, ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) రాష్ట్ర కోశాధికారి డీ.జీ.నరేందర్ ప్రసాద్ ప్రజానాట్యమండలి నాయకుడు ఉప్పలయ్య బృందానికి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ (ఏఐకేఎస్) జాతీయ కౌన్సిల్ సభ్యుడు రంగారెడ్డి జిల్లా సి.పి.ఐ కార్యవర్గ సభ్యుడు ఎం.ప్రభు లింగం, చేవెళ్ల నియోజవర్గం సి.పి.ఐ ఇన్చార్జ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, కే.రామస్వామి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ. భారత్ కేతు మజ్దూర్ యూనియన్ బికేఎంయు యూనియన్ జిల్లా అధ్యక్షుడు జె.అంజయ్య, మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, జిల్లా అధ్యక్షులు ఎండి.మబ్బుల్, షాబాద్ మండల సి.పి.ఐ కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం, తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం నాయకులు సుధాకర్ గౌడ్, శంకర్ పల్లి మండల కార్యదర్శి పి.సుధీర్ కుమార్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం( ఏ ఐ కె ఎస్) ఆఫీస్ బేరర్, చేవెళ్ల మండల సెక్రెటరీ సత్తిరెడ్డి. మాధవరెడ్డి, రైతు మహిళా సమైక్య నాయకురాలు అమృత, వడ్డే లలిత, కమ్యూనిస్టు పార్టీ మహిళా కార్యకర్తలు పార్టీ అభిమానులు స్వాగతం తెలిపి శాలువులతో సన్మానించారు.

# శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామం లో వృద్ధుల హక్కులపై ఐసీఎఫ్ఏఐ లా విద్యార్థుల వీధి నాటకం - చట్టపరమైన అవగాహన





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శంకర్పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామంలో వృద్ధుల హక్కులు మరియు సంక్షేమంపై అవగాహన కల్పించేందుకు ఐసీఎఫ్ఏఐ న్యాయ కళాశాల న్యాయ సహాయ సంఘం మంగళవారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో వృద్ధ గ్రామస్తులు, అధికారులు పాల్గొని లా విద్యార్థులు ప్రదర్శించిన వీధి నాటకాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమానికి ఒక రోజు ముందుగానే గ్రామస్తులకు చట్టపరమైన అవగాహన కార్యక్రమం గురించి సమాచారం అందించగా, పెద్ద సంఖ్యలో వృద్ధులు పాల్గొని తమ హక్కులపై వివరాలు తెలుసుకున్నారు. అధ్యాపకులు నిర్వహించిన ప్రసంగంలో వృద్ధుల హక్కులను సంరక్షించడానికి అవసరమైన చట్టపరమైన జ్ఞానం, అందుబాటులో ఉన్న రక్షణలు, ముఖ్యంగా తల్లిదండ్రుల పోషణ మరియు సంక్షేమ చట్టం%-%2007 లోని ప్రధాన అంశాలను స్పష్టంగా వివరించారు. ఈ చట్టం ప్రకారం పిల్లలు, బంధువులు తమ వృద్ధ తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం అందించాల్సిన బాధ్యత, వారి భద్రత, వైద్య సదుపాయాలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు, ప్రయాణ రాయితీలు (కొన్ని తాత్కాలికంగా నిలిపివేయబడ్డాయి) వంటి అంశాలపై పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించారు. అదేవిధంగా వృద్ధుల కోసం ఏర్పాటు చేసిన జాతీయ టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ 14567 %-% ఎల్డర్‌లైన్ సేవల గురించి కూడా వివరించారు. ఈ సేవ పెన్షన్ సమస్యలు, చట్టపరమైన సాయం, దుర్వినియోగ ఘటనల్లో జోక్యం, భావోద్వేగ మద్దతు, నిరాశ్రయ వృద్ధుల సంరక్షణ వంటి అంశాలను చూడడంలో సహాయపడుతుంది. లా విద్యార్థులు ప్రదర్శించిన వీధి నాటకం గ్రామస్తులను కదిలించింది. ఆస్తిని కొడుకుకు బదిలీ చేసిన వృద్ధ దంపతులు చివరకు అతడి నిర్లక్ష్యం, వదిలివేతను ఎదుర్కొనే కథను నాటకమార్గంగా చూపించారు. ఆస్తి బదిలీ అయినా, పిల్లలు పోషణ చేయన పక్షంలో తల్లిదండ్రులకు ఆస్తిని తిరిగి పొందే హక్కు ఉందన్న చట్టపరమైన సత్యాన్ని కోర్టు తీర్పు ద్వారా నాటకం హృదయానికి హత్తుకునేలా వినిపించింది. ఈ సందర్భంగా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యాలయంలో వృద్ధులకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని కూడా తెలియజేశారు. కార్యక్రమం ముగింపులో వృద్ధ గ్రామస్తులు తమ హక్కులపై అవగాహన కల్పించినందుకు ఐసీఎఫ్ఏఐ న్యాయ కళాశాల విద్యార్థులు, లీగల్ ఎయిడ్ సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్లారెడ్డిగూడలో రూ. 30లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు

- ఎల్లారెడ్డి గూడ కూ రెండేళ్లలో 2.50కోట్లా నిధులు
- పరమేశ్వర్ రెడ్డి కి,స్వర్ణరాజ్ శివమణి కి కృతజ్ఞతలు ఎల్లారెడ్డి గూడ ప్రజలు





**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ఈరోజు ఎల్లారెడ్డిగూడలో భూగర్భ డ్రైనేజి వ్యవస్థ పైప్ లైన్ పనులను అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి మాట్లాడుతూ- కాప్రా డివిజన్ లోని ఎల్లారెడ్డిగూడలో రూ. 30లక్షల వ్యయం తో భూగర్భ డ్రైనేజి వ్యవస్థ పైప్ లైన్ నిర్మాణ పనులను ప్రారంభించామన్నారు. కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు తమ ఎల్లారెడ్డిగూడ గ్రామవాసులతో తనను కలిసి వారి సమస్యలను ఏకరువుపెడుతూ గత ప్రభుత్వాల అలసత్వంతో ఎల్లారెడ్డిగూడ దశాబ్దాల నుండి అభివృద్ధికి నోచుకోక అనేక సమస్యలతో అవస్తలు పడుతున్నామని తెలపడంతో, తాను ఎల్లారెడ్డి గూడా సమస్యలను మా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిను., కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలలో కాప్రా డివిజన్ లోని ఎల్లారెడ్డిగూడ అభివృద్ధికి దాదాపు రూ.2.50కోట్ల నిధులు మంజూరు చేయించి భూగర్భ డ్రైనేజి, బాక్స్ డ్రైన్,మోడ్రన్ స్మశానవాటిక వంటి పనులను చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు-కాప్రా డివిజన్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు మాట్లాడుతూ- ఈరోజు కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి రూ. 20లక్షల వ్యయంతో ఎల్లారెడ్డిగూడ హనుమాన్ జంక్షన్ నుండి బస్టాప్ వరకు మరియు రూ. 10లక్షల వ్యయంతో తాళ్లబాయి నుండి షిరిడీనగర్ వరకు మొత్తం రూ. 30లక్షల వ్యయంతోయు జి డి పైప్ లైన్ పనులను ప్రారంభించడం ఎల్లారెడ్డిగూడ వాసిగా సంతోషం ఉందన్నారు. దశబ్దాల తరబడి తమ గ్రామం అభివృద్ధికి నోచుకోక వెనుకబడినదని కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కి మరియు కార్పొరేటర్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లలోనే ఎల్లారెడ్డిగూడలో లిరూ. 1.20కోట్ల నిధులతో బాక్స్ డ్రైయిన్ పనులను, రూ. 85లక్షల వ్యయంతో స్మశాన వాటిక అభివృద్ధి పనులు ఇప్పసటికే ప్రారంబం అయ్యి, నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఈరోజు రూ. 30లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ పనులను ప్రారంభం కావడంతో పాటు ఎల్లారెడ్డిగూడ లో త్వరలో త్రాగునీటి పైప్ లైన్ పనులు కూడా ప్రారంభం కానున్నాయన్నారు. అలాగే బస్సు సౌకర్యం లేక అవస్థలు పడుతున్న ఎల్లారెడ్డి గూడా మరియు పరిసర కాలనీల ప్రజలకు మరో వారం రోజుల్లో బస్సు సౌకర్యం రానుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామావాసులతో పాటు సంతోషంతో హర్షం చేస్తూ తమ సమస్యలను తెలిపిన వెంటనే స్పందించి, నిధులు సమకూర్చి, పనులను చేపడుతున్న సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కి మరియు కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కి ఎల్లారెడ్డి గూడా గ్రామవాసులు కృతజ్ఞతలు తెలియజేశారన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యస్సి సెల్ చైర్మన్ పత్తి కుమార్, చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా ఏ ఎం సి డైరెక్టర్ పూర్ణయాదవ్, మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, ఎల్లారెడ్డిగూడ గ్రామవాసులు జ్ఞానేశ్వర్ గౌడ్, నరేష్, సత్తిరెడ్డి,విఠల్ గౌడ్, అల్లం శంకర్ యాదవ్,సత్యం, అశోక్ యాదవ్, బాలయ్య, శ్రీశైలం, నిఖిల్ రెడ్డి, శ్రీశైలం, దామోదర్ రెడ్డి,సత్తయ్య, కుమార్ యాదవ్ , కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకులు పి పవన్ కుమార్,శ్రీధర్ రెడ్డి,ఉప్పల వినోద్ కుమార్, పడమటి మల్లారెడ్డి,సాయి యాదవ్, నాగరాజ్ యాదవ్,సుధాకర్ యాదవ్, సతీష్ యాదవ్, నరేందర్ గౌడ్, తన్నీరు శ్రీహరి, రిజ్వాన్ ఖాన్, ముత్తుజా,సంతోష్ చారి,ప్రదీప్, జగదీశ్,కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి మండలం మోకిల లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయంలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**



శంకర్ పల్లి మండలంలో మోకిల గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం వడ్డే లక్ష్మయ్య స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మోకిలా గ్రామ ప్రజలు, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. భజన మండలి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణం అయ్యప్ప భక్తి గీతాలతో మారుమోగి, ఆ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.ఈ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు, యువత, అయ్యప్ప మాలధారులు కలిసి సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన అందరికీ వడ్డే లక్ష్మయ్య స్వామి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆపదలో అపన్నా హస్తం పది వేల ఆర్థిక సహాయం



**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం చర్లపల్లి డివిజన్ కి చెందిన ఇంద్రల రాజు అనారోగ్యం మృతి చెందాడు.అతని కుటుంబాన్నీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు పరామర్శించి 10,000/- రూపాయల ఆర్థిక సహాయం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ అందించాడు.

# పాఠశాల పరిసరాలను శు భ్రంగా ఉంచాలి మరియు పాఠశాలను సుందరకరించాలి

- మండల విద్యాధికారి







**సదాశివపేట వాస్తవ తెలంగాణన్యూస్**

సంగారెడ్డి జిల్లా మంగళవారం రోజున సదాశివపేట మండలంలోనిప్రాథమిక పాఠశాల మద్దికుంట తాండా,ఉన్నత పాఠశాల తంగడపల్లి, ప్రాథమిక పాఠశాల తంగడపల్లి,ప్రాథమిక పాఠశాల తంగడపల్లి తాండా పాఠశాలను సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ప్రాథమిక పాఠశాల మద్దికుంట తాండాలో స్కావెంజర్ తెలిపి పాఠశాల పరిసరాలను శుభ్రం చేయించాలని హెచ్.ఎం కు తెలపడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మండలంలోని ప్రతి పాఠశాలలో పరిసరాలను స్కావెంజర్ లచే శుభ్రంగా ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక పాఠశాల తంగడపల్లి తాండా లో విద్యార్థులు అందరూ పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని హెచ్.ఎం కు తెలపడం జరిగిందన్నారు. ప్రాథమిక పాఠశాల తంగడపల్లిలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగిందని, విద్యార్థుల పాటు మధ్యాహ్న భోజనం రుచి చూపించడం జరిగిందని తెలిపారు.భోజనం రుచికరంగా వండి, వడ్డన చేసిన మధ్యాహ్నం భోజనం నిర్వాహకురాలను,హెచ్.ఎం ను అభినందించడం జరిగిందని తెలిపారు. తంగడపల్లి ఉన్నత పాఠశాలలో సైన్స్ లాబ్ ను పరిశీలించి, పాఠ్యాంశాలకు అనుగుణంగా విద్యర్థులకు ల్యాబ్ ఎక్విప్మెంట్స్ చూపిస్తూ పాఠ్యాంశాలను వివరించాలని తెలపడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎంలు హరికృష్ణ,నర్సింలు, ప్రవీణ్ కుమార్, సుధాకీర్తి,టీచర్స్ మరియు సిఆర్పి రాజేశ్వర్ పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## కమిషనర్ గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన




**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ పట్టణంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిషాముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా పట్టణంలోని జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ పాఠశాలలో డ్రగ్స్ నిర్మూలనకు, వాటి వాళ్ళ వచ్చే అనర్థాలు విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించి, డ్రగ్స్ నేర రహిత సమాజాన్ని నిర్మించడం యువత వల్లే సాధ్యమని మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని భారీగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి వారిచేత ప్రతిజ్ఞ చేయించారు, మత్తు రహిత సమాజాన్ని నిర్మించడం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోని ముందుకు రావాలన్నారు,ఈ మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు

- పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూములు,
- అసైన్మెంట్ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు
- భవిష్యత్తు అవసరాల కోసమే పరిరక్షణ
- భూముల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్చెరు/అమీన్పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:**

శరవేగంగా విస్తరిస్తున్న పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రజల భవిష్యత్తు అవసరాల కోసం ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూములు కబ్జాలకు గురికాకుండా చర్యలు తీసుకోబోతున్నట్లు స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భూముల పరిరక్షణకు ప్రజలందరూ సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట రెయిన్బో మెడోస్ కాలనీలో ప్రభుత్వ భూమి వివాదంపై ఎమ్మార్వో వెంకటేశం, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కృష్ణ లతో కలిసి ఆయన మంగళవారం క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, రెవెన్యూ అధికారులు, గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, డెవలపర్స్ తో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంతింటి కలను సాకారం చేసుకోవాలన్న లక్ష్యంతో ఇళ్లను కొలుగోలు చేసిన కాలనీ వాసులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వమని హామీ ఇచ్చారు. అందరి సమక్షంలో మరోమారు జాయింట్ సర్వే నిర్వహించి పూర్తి న్యాయం చేస్తామని తెలిపారు. రాష్ట్ర రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న పటాన్చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామస్థాయి నుండి ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూముల వివరాలను సేకరించి.. కబ్జాలకు గురికాకుండా పూర్తిస్థాయి రక్షణ ఏర్పాట్లు చేయబోతున్నట్లు తెలిపారు. గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలు, మున్సిపాలిటీల పరిధిలో ప్రభుత్వ పార్కులు, రహదారులను కబ్జా చేసి.. డబుల్ రిజిస్ట్రేషన్లు చేస్తూ కొనుగోలుదారులను మోసం చేస్తే చట్టరీత్య కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు. గజం భూమి కబ్జాకు గురైన కబ్జాదారులు జైలు ఊచలు లెక్క పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కొన్ని మండలాల పరిధిలో ప్రభుత్వ విద్యాసంస్థలు నెలకొల్పడానికి ప్రభుత్వ భూములు దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ కార్యాలయాలు, కమ్యూనిటీ ఫంక్షన్ హాల్లు, విద్యా సంస్థలు, సబ్ స్టేషన్లు, గోదాముల, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణానికిప్రభుత్వస్థలాలను వినియోగించబోతున్నట్లు తెలిపారు.

## నాగారం మున్సిపాలిటీ లో నూతన చికెన్ దుకాణ యాజమాన్య యూనియన్ ఏర్పాటు



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లో చికెన్ షాప్ యాజమా న్యం నూతనంగా యూనియన్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది అని సంబంధిత కమిటీ సభ్యులు తెలిపారు.నాగారం యూనియన్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ఉప అధ్యక్షులు రాజేష్ గౌడ్ మరియు శ్రీధర్ రెడ్డి ,జనరల్ సెక్రటరీ కుమార్ ,జాయింట్ సెక్రటరీ రమేష్ రెడ్డి,మరియు సయ్యద్ సాబీర్,సలహా దారులు శ్రీనివాస్ రెడ్డి,మహేందర్ రెడ్డి ,కమిటీ సభ్యులు చారి ,సంతోషం గౌడ్,నాగిరెడ్డి ,సుదర్శన్ ,రియాజ్ సాయికృష్ణ రెడ్డి ,బాలు ఏం.సతీష్ గౌరవ అధ్యక్షులు రామంతాపూర్ యూనియన్ ప్రెసిడెంట్ వరుణ్ యాదవ్ మరియు ఉప్పల్ యూనియన్ ప్రెసిడెంట్ శేఖర్ మరియు మల్కాజ్గిరి ప్రెసిడెంట్ విజయ్ కుమార్ మరియు రాజు మరియు శ్రీనివాస్ రెడ్డి లుగా కార్యవర్గం ఏర్పాటు చేసుకోవడం జరిగింది అని కమిటీ సభ్యులు తెలిపారు.

# సబ్ డివిజన్ పోలీసులతో ముఖ్య సమావేశం

**- రాబోయే స్థానిక ఎన్నికలకు శాంతి భద్రతల ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి:**
**- డీఎస్పీ నరేందర్ గౌడ్.**





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా తూప్రాన్ పరిది లో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసుల ముఖ్య సమావేశం నిర్వహించారు, సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో నమోదైన కేసుల వివరాలను, స్టేషన్ లలో చాలా రోజులుగా పెండింగ్ విచారణ కేసులు, అమలు కానీ ఎన్డిడబ్ల్యూస్, ప్రాపర్టీ అపెన్సి ప్రాపర్టీ ఆపెన్సెస్ లో ఉన్న ఫైళ్లను పరిశీలించి కేసు ల వివరాలను తెలుసుకొని కోర్టులో పరిష్కరించే కేసులను తొందరగా కేసులను పరిష్కరించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు, హైవేలపై ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకోని ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా 100 డైల్ కాల్ వచ్చిన వెంటనే సకాలంలో స్పందించి బాధితుల వద్దకు చేరుకొని సమస్యను పరిష్కరించాలని, ఈ మధ్యకాలంలో అధికంగా జరుగుతున్న ఆన్లైన్ మోసాలపై అన్ని ప్రజలకు అవేర్నెస్ కల్పించాలని, సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించలని దొంగలను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకమన్నారు, రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శాంతి భద్రతల కోసం ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకొవలన్నారు, ప్రజల భద్రత కోసం పోలీస్ లు మరియు సిబ్బంది వారు తమ పనితీరుని మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు, సిఐ రంగాకృష్ణ,సీఐ వెంకట రాజగౌడ్, సబ్ డివిజన్ ఎస్ఐ లు శివానందం,చైతన్య రెడ్డి,సుభాష్ గౌడ్, రాజు,మధుకర్ రెడ్డి, నారాయణ గౌడ్, సృజన,బాలరాజ్, రాజేష్ పాల్గొన్నారు

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

**- ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా**
**యూనిటీ మార్చ్- మేరా యువ భారత్**



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్ /**
మేడ్చల్ జిల్లా కీసర మండలం ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి పురస్కరించుకొని, కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న "యూనిటీ మార్చ్ – మేరా యువ భారత్" కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ క్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి కంటెస్టెంట్ ఏనుగు సుదర్శన్ రెడ్డి,నాగారం మున్సిపాలిటీ అద్యక్షులు నాగరాజు యాదవ్,దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు నరేష్ పటేల్, కీసర మండలం అద్యక్షులు బాలరాజు యాదవ్, నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మరియు జవహర్ నాగర్ అద్యక్షులు ,ఓబీసీ నాయకులు, జిల్లా, మండల కేంద్ర నాయకులు బారీ సంఖ్యలో హాజరయ్యి డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం, ఆనంద్‌బాగ్ నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం, సర్దార్ పటేల్ నగర్ వరకు యూనిటీ మార్చ్ లో పాల్గొన్నారు. భరత మాత గర్వించే బిడ్డ , భారత దేశ యువకులు ఆదర్శ ప్రాయుడు సర్దార్ వల్లభబాయి పటేల్ . 150 జయంతి సందర్భంగా దేశవ్యాప్తం గా సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్మరించుకుని ఆయనను ప్రతి ఒక్కరూ మననం చేసుకోవాలి అని నాయకులు అన్నారు.అనేకమంది త్యాగాల ఫలితం మన స్వాతంత్ర దేశం. ఈ దేశాన్ని ఒక్కటిగా చేయడం లో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర.ఆయన పోరాట ఫలితమే మన భారత దేశం. ఉక్కు మనిషిగా వారి త్యాగాలు మననం చేసుకోవడం మన కర్తవ్యం. అని నాయకులు ఆయనను కొని యాడరు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు మహేందర్ యాదవ్ , డాక్టర్ బొమ్మ యాదగిరి, అనిల్ గుప్తా, మల్లికార్జున్, శ్రీధర్, శివ కేశవ, పాల్గొన్నారు.

## జీడిమెట్లలో ప్రభుత్వ ఉద్యోగాల పేరిట భారీ మోసం - నిందితుడు రిమాండ్
## అప్రమత్తంగా ఉండాలంటూ బాలనగర్ డివిజన్ పోలీసుల సూచన

**- జీడిమెట్ల, కుత్బుల్లాపూర్**



**వాస్తవ తెలంగాణని ప్రతినిధి దుర్గారావు...**
ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి నిరుద్యోగుల నుండి లక్షల రూపాయలు వసూలు చేసిన పెద్ద మొత్తంలో మోసం వెలుగుచూసింది. ఈ నెల 15వ తేదీన జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఇంద్రజీత్ గిరి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో ఈ ఘటన బయటపడింది. ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ప్రకారం, శ్రీకాకుళం జిల్లా (ప్రస్తుత పార్వతీపురం మణ్యం జిల్లా)కు చెందిన కణిపాక చంద్రశేఖర్ అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి తనతో పాటు మరికొంతమంది నుండి డబ్బులు తీసుకున్నాడు. ఒక్కో బాధితుడు ?32,000 నుంచి 1,00,000 వరకు చెల్లించినట్లు పోలీసులు వెల్లడించారు. ఫేక్ అపాయింట్మెంట్ ఆర్డర్లు, నకిలీ ఐడి కార్డులతో మోసం ఉద్యోగాల గురించి అడిగిన బాధితులకు నిందితుడు అపాయింట్మెంట్ ఆర్డర్ పత్రాలు, ఐడి కార్డులు ఇచ్చాడు. అయితే ఇవి పూర్తిగా నకిలీ పత్రాలని బాధితులు గ్రహించడంతో అతని నిజస్వరూపం బయటపడింది. డబ్బులు అడిగినప్పుడు కొంత మొత్తమని ఇచ్చినవి కూడా నకిలీ నోట్లే కావడం బాధితులను మరింత దిగ్భ్రాంతికి గురిచేసింది.కేసు నమోదు %-% నిందితుడు అరెస్టుఫిర్యాదు మేరకు సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు ఇప్పటివరకు 10 మంది బాధితుల స్టేట్మెంట్లు రికార్డు చేశారు. సేకరించిన ఆధారాల ఆధారంగా ప్రధాన నిందితుడు కణిపాక చంద్రశేఖర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.నిందితుడి వద్ద నుండి సెల్‌ఫోన్లు, నకిలీ కరెన్సీ, ఫేక్ అపాయింట్మెంట్ ఆర్డర్లు, నకిలీ ఐడి కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఫోన్లలో ఉన్న డేటాను విశ్లేషించి మరిన్ని వివరాలు సేకరించేందుకు చర్యలు కొనసాగిస్తున్నాము అని విచారణాధికారులు వెల్లడించారు.ఇంకా మోసపోయిన వారు ముందుకు రావాలని సూచనఈ తరహా మోసాలకు గురైన వారు భయపడకుండా ముందుకు వచ్చి పోలీసులను సంప్రదించాలని బాలానగర్ డివిజన్ పోలీసు అధికారులు విజ్ఞప్తి చేశారు."ప్రజల భద్రత కోసం మా స్థాయిలో అన్ని చర్యలు తీసుకుంటాము" అని బాలానగర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ తెలిపారు.

# జమ్మిగడ్డ బి జె ఆర్ నాగర్ అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నా కేశెట్టి ప్రసాద్





**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్ /**
మేడ్చల్ జిల్లా కాప్రా మండలం ఏ ఎస్ రావు నగర్ డివిజన్ జమ్మిగడ్డ బీజె ఆర్ కాలనీలో గల శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం వార్షికోత్సవం సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాకాల రాజన్న పిలుపుమేరకు అక్కడ జరిగినటువంటి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కేశెట్టి ప్రసాద్ ఏఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాకాల రాజు, స్టేట్ ఓబీసీ కన్వీనర్ మేదరి రామలింగం ,డివిజన్ టు ఎస్సిసెల్ ప్రెసిడెంట్ తాడూరు అనిల్ కుమార్ భద్రగామ నర్సింహా జమ్మిగడ్డ శ్రీనివాస్ కే ప్రకాష్ ప్రసాద్ ఇంకా ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారులి

## కప్రా నేతాజీ నాగర్ లో గౌతం మోడల్ స్కూల్ ను పరిశీలించినా

**- ఎన్ .హెచ్ .ఆర్ .సి.**





**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్రా మండలం హైదరాబాద్ కాప్రా సర్కిల్ నేతాజీ నగర్లో నూతనంగా ఏర్పాటు చేసిన గౌతం మోడల్ స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా ఉందనే పిర్యాదుపై ఎన్.హెచ్.ఆర్.సీ మెంబర్ ఐపీఎస్ ఇలాక్యా కరుణాకర్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా విద్యాశాఖతో కలిసి జాయింట్ ఇన్స్పెక్షన్, స్కూల్ భవనం, వసతులు, రోడ్డు సౌకర్యం, పార్కింగ్ తదితర అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఎన్.హెచ్.ఆర్.సీ. పాల్గొన్న మున్సిపల్, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, రెవెన్యూ పాల్గొన్నారు.

# నల్లమల చైన్‌సా

నల్లమల రహస్యం %- 10



%తన ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన రుద్రతో 'నల్లమల చైన్‌సా' అంటే ఏంటో చెప్పడం ప్రారంభించాడు సీఐ. 'రుద్ర.. ఈ యాగంలో నేను బలివ్వాలనుకొన్న వారందరినీ ఎక్కడ బలిస్తే, దాని ఫలం దక్కుతుందో ఆయా రహస్య ప్రాంతాల్లో ఎప్పుడో బంధించా. ఒకవేళ, వాళ్ల జాడను ఎవరైనా కనుగొని, రక్షిస్తారేమోనని అత్యంత పదునైన రంపాలు, గొడ్డళ్లను తాళ్లకు కట్టి, ఓ సెక్యూరిటీ డివైజ్‌తో అనుసంధానించా. వాళ్లను విడిపించాలంటే, ఆ డివైజ్‌ను ఆన్ చేసి అందులో కనిపించే ప్రశ్నకు సరైన సమాధానాన్ని ఇవ్వాలి. అప్పుడే, ఆ బంధనాలు తెంచుకొంటాయి' అని వికటాట్టహాసం చేశాడు.ఇంకా శరత్ చెబుతూ 'సమాధానం చెప్పడంలో పొరపాటు జరిగినా, డివైజ్‌ను ఆన్ చేయకుండా గడప దాటినా 'నల్లమల చైన్‌సా' యాక్టివేట్ అయ్యి బలికాబోయే వ్యక్తి ముక్కలు ముక్కలుగా మిగులుతాడు. ఇప్పుడు లత విషయంలో అదే జరిగింది' అంటూ అసలు విషయం చెప్పాడు. 'మరి వారందరినీ కాపాడాలంటే ఏం చేయాలి?' అంటూ రుద్ర అడిగిన ప్రశ్నకు.. గట్టిగా నవ్విన శరత్.. 'ఒరేయ్ పిచ్చోడా.. అది కూడా నేనే చెప్పాలా? నేనడిగే 5 ప్రశ్నలకు ఇచ్చిన టైమ్‌లో కరెక్ట్‌గా ఆన్సర్లు చెప్పు. దీంతో బలిచ్చే వ్యక్తి ఎక్కడ ఉన్నాడో నేను చెప్తా. అక్కడికి వెళ్లి, డివైజ్‌ను ఆన్ చెయ్యి. అందులోని ప్రశ్నకు కరెక్ట్ ఆన్సర్ చెప్పు. అంతే' అంటూ కట్లతో కుర్చీలో కూర్చొని ఉంటూనే భుజాలు ఎగురవేశాడు శరత్. దీంతో ఒళ్లు మండిన రుద్ర.. 'అయితే, భుజాలు ఎగరేయడం ఆపేసి.. క్వశ్చన్లు అడగరా పెద్ద పిచ్చోడా' అంటూ చురక అంటించాడు.రుద్రను ఎలాగైనా ఓడించాలన్న కసితో ప్రశ్నలు అడగడం ప్రారంభించాడు శరత్.. మొదటి ప్రశ్న: నా దగ్గర 8 గుడ్లు ఉన్నాయ్. అందులో రెండింటిని పగులగొట్టా.. రెండింటితో ఫ్రై చేశా.. రెండింటిని తిన్నా.. ఇప్పుడు నా దగ్గర ఎన్ని గుడ్లు ఉన్నాయ్.. యువర్ టైమ్ స్టార్ట్స్ నౌ.. వన్..టూ' రుద్ర ఆన్సర్ చెప్పాడు. 'రెండో ప్రశ్న.. ఇద్దరు అమ్మాయిలు ఒకే తేదీ, ఒకే సంవత్సరం, ఒకే హాస్పిటల్, ఒకే గదిలో, ఒకే ఆవిడకు పుట్టారు. అయితే వారి వయసు సేమ్ కాదు.. ఎలా? యువర్ టైమ్ స్టార్ట్స్ నౌ.. వన్.. టూ.. త్రీ..' రుద్ర సమాధానం చెప్పాడు. మూడో ప్రశ్న.. 'ఒక గదిలో నాలుగు మూలలు ఉన్నాయ్. ప్రతీ మూలలో ఒక బంతి ఉంది. ఆ బంతి ముందు మరో మూడు బంతులు ఉన్నాయ్. ఇప్పుడు ఆ గదిలో ఉన్న మొత్తం బంతుల నుంచి ఒక బంతిని తీసివేస్తే, మిగిలే బంతులు ఎన్ని? యువర్ టైమ్ స్టార్ట్స్ నౌ.. వన్.. టూ.. త్రీ..' రుద్ర సమాధానం చెప్పాడు. నాలుగో ప్రశ్న.. మా మేనత్త ఈ గదిలో వాచీ మర్చిపోయింది.అని చిన్నప్పుడు నా స్నేహితుడు నన్ను అడిగాడు. ఈ వాక్యంలో మూడు జీవులు ఉన్నాయట. అవేంటీ? యువర్ టైమ్ స్టార్ట్స్ నౌ.. వన్.. టూ.. ' రుద్ర సమాధానం చెప్పాడు. చివరి ప్రశ్న. లక్ష్మీదేవి తామరలోనే ఎందుకు కూర్చుంటుంది.. లక్ష్మీదేవికి ఇరుపక్కల ఏనుగులు ఎందుకు ఉంటాయ్? యువర్ టైమ్ స్టార్ట్స్ నౌ.. వన్.. టూ.. త్రీ.. ఫోర్..' రుద్ర సమాధానం చెప్పాడు. తాను అడిగిన అన్ని ప్రశ్నలకు కరెక్ట్ సమాధానం చెప్పిన రుద్రతో 'శభాష్ రుద్ర. బాగా చెప్పావ్. బంధించిన మూడో వ్యక్తిని కాపాడుకోవాలంటే ఉత్తర దిక్కు ఉన్న వాగు ఒడ్డున ఓ చిన్న గదికి వెంటనే వెళ్లు. లేకపోతే, 'నల్లమల చైన్‌సా' విజృంభిస్తుంది' అంటూ నవ్వాడు శరత్. మూడో వ్యక్తిని యువర్ టైమ్ స్టార్ట్స్ నౌ.. వన్.. టూ.. త్రీ..' రుద్ర సమాధానం చెప్పాడు. మూడో ప్రశ్న.. 'ఒక గదిలో నాలుగు మూలలు ఉన్నాయ్. ప్రతీ మూలలో ఒక బంతి ఉంది. ఆ బంతి ముందు మరో మూడు బంతులు ఉన్నాయ్. ఇప్పుడు ఆ గదిలో ఉన్న మొత్తం బంతుల నుంచి ఒక బంతిని తీసివేస్తే, మిగిలే బంతులు ఎన్ని? యువర్ టైమ్ స్టార్ట్స్ నౌ.. వన్.. టూ.. త్రీ..' రుద్ర సమాధానం చెప్పాడు. నాలుగో ప్రశ్న.. మా మేనత్త ఈ గదిలో వాచీ మర్చిపోయింది.అని చిన్నప్పుడు నా స్నేహితుడు నన్ను అడిగాడు. ఈ వాక్యంలో మూడు జీవులు ఉన్నాయట. అవేంటీ? యువర్ టైమ్ స్టార్ట్స్ నౌ.. వన్.. టూ.. ' రుద్ర సమాధానం చెప్పాడు. చివరి ప్రశ్న. లక్ష్మీదేవి తామరలోనే ఎందుకు కూర్చుంటుంది.. ఎలాగైనా కాపాడుకోవాలని రామస్వామి, స్నేహిల్, జయ, శివుడు అండ్ టీమ్‌తో శరత్ చెప్పిన అడ్రస్‌కు పరిగెత్తాడు రుద్ర.శరత్ చెప్పినట్లే వాగు ఒడ్డున ఓ చిన్న గది ఉంది. గది తలుపు పక్కన ఓ బాక్స్‌లో డివైజ్ ఉంది. దాన్ని యాక్టివేట్ చేశాడు రుద్ర. ఆ వెంటనే ఆ డివైజ్‌లో నుంచి ఓ వాయిస్ బయటకు వినిపించింది. 'నమస్తే.. ఈ డివైజ్‌ను ఆన్ చేసినందుకు మీకు కృతజ్ఞతలు. గదిలోని వ్యక్తిని 'నల్లమల చైన్‌సా' నరికి చంపకుండా ఉండాలంటే స్క్రీన్ మీద కనిపించే ప్రశ్నకు సమాధానాన్ని అదే స్క్రీన్‌పై టైప్ చేయండి. కరెక్ట్ సమాధానం చెప్తే, గదిలోపలి వ్యక్తితో పాటు మీరు కూడా బతికిపోతారు. లేకపోతే, గదిలోపలి వ్యక్తిని చైన్‌సా బలితీసుకొంటే, మిమ్మల్ని పాతాళ రక్కసి మింగేస్తుంది. నా వాయిస్ ముగియగానే ప్రశ్న కనిపిస్తుంది. ఐదు సెకండ్లలో ఆన్సర్ టైప్ చేసి సబ్మిట్ చేయాలి. ఆల్ ది బెస్ట్' అని వాయిస్ ఓవర్ ముగిసింది.అది విన్న రుద్రతో పాటు అందరి కింద భూకంపం వచ్చినంత పనైంది. 'కొత్తగా ఈ పాతాళ రక్కసి ఏంటి?' అంటూ అందరూ భయపడుతుండగానే.. డివైజ్ స్క్రీన్‌పై ప్రశ్న కనిపించింది. 'ఉత్తరం దిక్కునున్న వాగుకు వచ్చిన మీరు ఉత్తరం వైపున తలపెట్టి పడుకొంటే ఏమౌతుంది? పెద్దలు అలా పడుకోవద్దని ఎందుకు అంటారు.. యువర్ టైమ్ స్టార్ట్ నౌ.. వన్, టూ, త్రీ, ఫోర్' ఇంతలో రుద్ర టైప్ చేయడం పూర్తి చేశాడు. అంతే, గది తలుపు దానంతట అదే తెరుచుకొంది. టేబుల్‌కు కట్టిన 'నల్లమల చైన్‌సా' బంధనాలు తెగిపోయాయి. దీంతో వెంటనే లోపలికి వెళ్లారు రుద్ర అండ్ టీమ్. టేబుల్ మీద పడుకొని ఉన్న ఓ పాతికేండ్ల కుర్రాడిని స్పృహలోకి తీసుకొచ్చారు. అది పక్కనబెడితే, శరత్ అడిగిన ప్రశ్నలకు, డివైజ్‌లోని ప్రశ్నకు రుద్ర ఏ ఆన్సర్లు ఇచ్చాడో..కనిపెట్టారా? సమాధానం:మొదటి సమాధానం: 6, రెండో సమాధానం: వేర్వేరు నెలల్లో పుట్టారు, మూడో సమాధానం: 3 కాదు 4 (తీసివేస్తే అంటే తీసి మళ్లీ వేస్తే), రుద్ర సమాధానం చెప్పాడు. నాలుగో ప్రశ్న.. మా మేనత్త ఈ గదిలో వాచీ మర్చిపోయింది.అని చిన్నప్పుడు నా స్నేహితుడు నన్ను అడిగాడు. ఈ వాక్యంలో మూడు జీవులు ఉన్నాయట. అవేంటీ? యువర్ టైమ్ స్టార్ట్స్ నౌ.. వన్.. టూ.. ' రుద్ర సమాధానం చెప్పాడు. చివరి ప్రశ్న. లక్ష్మీదేవి తామరలోనే ఎందుకు కూర్చుంటుంది.. లక్ష్మీదేవికి ఇరుపక్కల ఏనుగులు ఎందుకు ఉంటాయ్? యువర్ టైమ్ స్టార్ట్స్ నౌ.. వన్.. టూ.. త్రీ.. ఫోర్..' రుద్ర సమాధానం చెప్పాడు. తాను అడిగిన అన్ని ప్రశ్నలకు కరెక్ట్ సమాధానం చెప్పిన రుద్రతో 'శభాష్ రుద్ర. బాగా చెప్పావ్. బంధించిన మూడో వ్యక్తిని కాపాడుకోవాలంటే ఉత్తర దిక్కు ఉన్న వాగు ఒడ్డున ఓ చిన్న గదికి వెంటనే వెళ్లు. లేకపోతే, 'నల్లమల చైన్‌సా' విజృంభిస్తుంది' అంటూ నవ్వాడు శరత్. మూడో వ్యక్తిని ఎలాగైనా కాపాడుకోవాలని రామస్వామి, స్నేహిల్, జయ, శివుడు అండ్ టీమ్‌తో శరత్ చెప్పిన అడ్రస్‌కు పరిగెత్తాడు రుద్ర.శరత్ చెప్పినట్లే వాగు ఒడ్డున ఓ చిన్న గది ఉంది. గది తలుపు పక్కన ఓ బాక్స్‌లో డివైజ్ ఉంది. దాన్ని యాక్టివేట్ చేశాడు రుద్ర. ఆ వెంటనే ఆ డివైజ్‌లో నుంచి ఓ వాయిస్ బయటకు వినిపించింది. 'నమస్తే.. ఈ డివైజ్‌ను ఆన్ చేసినందుకు మీకు కృతజ్ఞతలు. గదిలోని వ్యక్తిని 'నల్లమల చైన్‌సా' నరికి చంపకుండా ఉండాలంటే స్క్రీన్ మీద కనిపించే ప్రశ్నకు సమాధానాన్ని అదే స్క్రీన్‌పై టైప్ చేయండి. కరెక్ట్ సమాధానం చెప్తే, గదిలోపలి వ్యక్తితో పాటు మీరు కూడా బతికిపోతారు. లేకపోతే, గదిలోపలి వ్యక్తిని చైన్‌సా బలితీసుకొంటే, మిమ్మల్ని పాతాళ రక్కసి మింగేస్తుంది. నా వాయిస్ ముగియగానే ప్రశ్న కనిపిస్తుంది. ఐదు సెకండ్లలో ఆన్సర్ టైప్ చేసి సబ్మిట్ చేయాలి. ఆల్ ది బెస్ట్' అని వాయిస్ ఓవర్ ముగిసింది.అది విన్న రుద్రతో పాటు అందరి కింద భూకంపం వచ్చినంత పనైంది. 'నాలుగో సమాధానం: నత్త, ఈగ, చీమ, ఐదో సమాధానం: సరస్సులో తామర నిలకడగా ఉండదు. డబ్బుకు రూపమైన తాను కూడా నిలకడలేనిదాన్ని అని, జాగ్రత్త పడాలని లక్ష్మీదేవి చెప్పడమే దాని అర్థం. తాను ఉన్న వ్యక్తికి లోకంలో గజబలమంతటి శక్తి ఉంటుందని చెప్పడానికే లక్ష్మీదేవికి ఇరువైపులా ఏనుగులు ఉంటాయి. డివైజ్ సమాధానం: భూమి గురుత్వాకర్షణ శక్తి ఉత్తర, దక్షిణా దిశల్లో అటువైపున తలపెట్టి పడుకొంటే మెదడుపై ప్రభావం ఉండి ఆరోగ్య, మానసిక, రక్తప్రసరణ సమస్యలు వస్తాయి. అందుకే, ఉత్తరం దిక్కు తలపెట్టి పడుకోవద్దని పెద్దలు చెప్తారు

# 10 రోజుల్లో పంచాయతీ నోటిఫికేషన్



**హైదరాబాద్, నవంబర్ 18:** తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాపాలన వారోత్సవాల అనంతరం ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గం సమావేశంలో డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహి ంచాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ వారోత్సవాల అనం తరం ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించి ంది. డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీ పరంగా 42% రిజర్వేషన్లు కల్పిస్తూ.. గ్రామ పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయిం చింది. అయితే మొదట గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది ప్రభుత్వం. మార్చి 31లోపు 15వ ఆర్థిక సంఘం కాలపరిమితి ముగియనుం డడంతో అప్పటిలోగా ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తోంది. అలా కుదరకపోతే.. గ్రామాలకు రావాల్సిన దాదాపు రూ.3వేల కోట్ల నిధులు కోల్పోతామని భావిస్తోంది ప్రభుత్వం. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించింది. పార్టీ పరంగానూ 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.దీనిలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేస్తోంది. మంత్రివర్గ సమావేశంలో గ్రామీణ పాలనను పునరుద్ధరించే దిశగా కీలక నిర్ణయాలు తీసుకోవడంతోపాటు.. అధికారులు దీనిపై కసరత్తు ముమ్మరం చేశారు.. అంతా సవ్యంగా జరిగితే.. వచ్చే పది రోజుల్లో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. డిసెంబర్ 15లోపు మొత్తం ప్రక్రియ పూర్తిచేయాలన్న లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్ధేశించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న 23% బీసీ రిజర్వేషన్లను మొత్తం రిజర్వేషన్లు 50%కు లోపే ఉండేలా గ్రామాల వారీగా పునర్విభజన చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ప్రత్యేక కమిషన్‌కు రిజర్వేషన్ల ఖరారుపై ఆదేశాలు పంపనుంది. ఈ ప్రక్రియకు వారం రోజులు పట్టే అవకాశం ఉందని అంచనా. కమిషన్ నివేదిక వచ్చేనాటికి రెండు%-%మూడు రోజుల్లో నోటిఫికేషన్ వెలువడనుంది.పం చాయతీ ఎన్నికలు పార్టీ రహితం అయినప్పటికీ, పార్టీ తరపున పోటీ చేసే సర్పంచ్, వార్డు సభ్యుల ఎంపికలో కనీసం 42% బీసీలను ఇవ్వాలని, అవసరమైతే 60% వరకు అవకాశమి వ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జ్‌లకు స్పష్టంగా తెలియజేయా లని ఆయన మంత్రులకు దిశానిర్దేశం చేశారు.ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు ఎన్నికలు పూర్తి చేయకపోతే గ్రామీణ సంస్థలకు కేటాయించాల్సిన రూ.3,000 కోట్ల ఆర్థిక సంఘ నిధులు కోల్పోయే ప్రమాదం ఉందన్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ వేగవం తమైన నిర్ణయం తీసుకుంది.సుప్రీం, హైకోర్టు మార్గదర్శ కాలతో.రిజర్వేషన్లలో 50% పరిమితిని దాటకూడదన్న హైకోర్టు, సుప్రీంకోర్టు సూచనల నేపథ్యంగా ప్రత్యేక కమిషన్‌నే రిజర్వేషన్ల ఖరారుకు బాధ్యుల్ని చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 24న హైకోర్టు పరిశీలన అనంతరం వచ్చే క్యాబినెట్ సమావేశంలో మరిన్ని నిర్ణయాలు తీసుకోనున్నారు.డిసెంబర్ 8%-%9: తెలంగాణ గ్లోబల్ సమ్మిట్డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌ను విజయవంతం చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. ఫ్యూచర్ సిటీలో జరిగే ఈ సమ్మిట్ కోసం ప్రజాభవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. డిసెంబర్ మొదటి వారంలో జరగనున్న ప్రజాపాలనా విజయోత్సవాల ఏర్పాట్లను కూడా సమీక్షించారు.తదుపరి క్యాబినెట్ సమావేశం ఈ నెల 29న జరుగుతుంది. ఇందులో సమగ్ర విద్యుత్ విధానంపై ధీమామంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రులు విడిగా సమావేశమై జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో వచ్చిన విజయంపై చర్చించారు. ఈ గెలుపు ప్రజలు ప్రభుత్వ పనితీరు పట్ల చూపించిన విశ్వాసానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. బీసీలు, ముస్లింలు, సెటిలర్ల ఓటు బ్యాంక్ పార్టీకి మరింత బలం ఇదే ఉత్సాహంతో రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ విజయం సాధించగలమని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఎయిర్‌పోర్ట్ టెర్మినల్స్‌లో బ్లాస్ట్ జరుగుతుంది గుర్తుతెలియని వ్యక్తులు మెయిల్




**హైదరాబాద్, నవంబర్ 18:** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి తరచూ బాంబు బెదిరింపు కలకలం రేపుతోంది. బాంబు ఉన్నట్లు మెయిల్ రావడంతో విమానాశ్రయ సిబ్బంది అలర్ట్ అయి తనిఖీలు చేయడం.. ఆ తరువాత అవి ఫేక్ అని తేలడం జరుగుతూనే ఉంది. అయితే ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు వార్తలతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇప్పుడు తాజాగా మరోసారి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు రావడంతో విమానాశ్రయ సిబ్బంది అప్రమత్తమయ్యారు.(మంగళవారం) ఉదయం 10:05 గంటలకు ఎయిర్‌పోర్టులో బాంబు ఉన్నట్లుగా మెయిల్ వచ్చింది. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్స్‌లో బ్లాస్ట్ జరుగుతుందని ప్రయాణికులను వెంటనే ఖాళీ చేయాలని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్‌లో హెచ్చరించారు. కసబ్‌ను మైనర్‌గా విచారణ చేయకుండానే ఉరి తీశారని మెయిల్‌లో రాశారు. ఈరోజు ఆపరేషన్ కోసం లాజిస్టిక్స్ సిద్ధం చేయడానికి 3 నెలలు పట్టిందని మెయిల్ సారాంశం.హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్‌లో ఉన్న ముస్లింలు, మహిళలు, పిల్లలను ఖాళీ చేయాలని కోరుతూ మెయిల్ పంపారు. దీంతో విమానాశ్రయ సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే ఎయిర్‌పోర్టులో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. మెయిల్ ఎవరు పంపారు?.. ఎక్కడి నుంచి వచ్చింది అనే దానిపై కూడా విమానాశ్రయ సిబ్బంది ఆరా తీసే పనిలో ఉన్నారు.

# కుట్ర చేసే బయటకు పంపారు



**ఖమ్మం, నవంబర్ 18:** కొత్త రాజకీయ పార్టీ గురించి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళ వారం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీపై విరుచుకు పడ్డారు. తనను ఏ విధంగా పార్టీ నుంచి బయటకు పంపారనే విషయాన్ని తెలియజేశారు. రాజకీయ పార్టీ గురించి ఇప్పుడప్పుడే ఆలోచన చేయటం లేదని కవిత అన్నారు. బీఆర్ఎస్‌లో నుంచి తనను సస్పెండ్ చేశారని.. ఆ పార్టీతో తనకెటువంటి సంబంధాలు లేవని స్పష్టం చేశారు. కుట్రతో బీఆర్ఎస్ నుంచి తనను బయటికి పంపించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొంతమంది కుట్ర చేసి తనను.. తన కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీకి దూరం చేశారన్నారు. తన జీవితంలో చిన్న పొరపాటు కూడా చేయలేదన్నారు.రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షం బాధ్యతగా వ్యవహరించటంలేదని విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన బలమైన నేత తుమ్మల నాగేశ్వరావును బీఆర్ఎస్ వదులుకోవడంతోనే మూడోసారి అధికారంలోకి రాకుండా పోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. తుమ్మల బయటకు వెళ్లడంతోనే రాష్ట్రంలో గులాబీ పార్టీ పరిస్థితి తలకిందులైం దన్నారు. తుమ్మల లాంటి నేతను బీఆర్ఎస్ వదులుకోవడం నూటికి నూరు శాతం పెద్ద తప్పే అని అన్నారు. తెలంగాణలో ప్రతిపక్షం ఫెయిల్ అయ్యిందని.. తన బాధ్యతను నిర్వర్తించలేక పోతోందని వ్యాఖ్యలు చేశారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రను భవిష్యత్తులో తాము పోషించబోతున్నామన్నారు. బీఆర్ఎ స్ పార్టీలో ఉన్నప్పుడు తనకు ఎక్కడా ఎటువంటి అవకా శం ఇవ్వలేదని.. కనీసం ఒక టీచర్ పోస్ట్ కూడా ట్రాన్స్ఫర్ చేయి ంచుకోలేకపోయానని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌లో జాగృతి కార్య కర్తలకు అన్యాయం చేశారని... కనీస గుర్తింపు ఇవ్వలేదని కవిత సంచలన కామెంట్స్ చేశారు.కవిత ఇంకా మాట్లాడుతూ.. తెలం గాణ ఉద్యమానికి ఊపిరులు ఊదిన జిల్లా ఖమ్మం జిల్లా అని జాగృతి అధ్యక్షురాలు అన్నారు. జలగం వెంగళరావు ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఖమ్మం జిల్లా పూర్తిగా మారిపోయిందని గుర్తుచేశారు. వెంగళరావు హయాంలో జిల్లా విశేషంగా అభివృద్ధి చెందిందన్నారు. ఆ తరువాత పెద్దలు తుమ్మల నాగేశ్వరావు ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. ఖమ్మం అభివృద్ధి కోసం ఎవరి ప్రయత్నం వారు చేసినప్పటికీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందలేదని అన్నారు. ఇంకా ఖమ్మం అభివృద్ధి చెందాల్సి ఉందని.. సీతారామ ప్రాజెక్టును కూడా వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.సామాజిక తెలంగాణ రావాలన్నదే తన ఆశయమని.. అవకాశం, అధికారం, ఆత్మగౌరవం కోసమే తన పోరాటమని కవిత స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి విప్లవాత్మకమైన మార్పులు రావాలని.. అన్ని వర్గాలకు అధికారం అందాలని ఆకాంక్షించారు. బీసీలకు భిక్షం వేయొద్దని.. బిక్షం వేస్తే తీసుకోవ డానికి వాళ్ళు బిచ్చగాళ్ళు కాదన్నారు. బీసీల పేరుతో కాంగ్రెస్ ఢిల్లీలో దొంగ దీక్షలు చేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి బీసీల ద్రోహిగా మిగిలిపోతారని.. నూటికి నూరు శాతం బీసీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగబ ద్ధంగా బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేయాలని డిమాండ్ చేశారు.జమలాపురం టెంపుల్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని. డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క జమలాపురం ఆలయంపై దృష్టిపెట్టాలని డిమాండ్ చేశారు. పాతర్లపాడులో సామినేని రామారావు దారుణ హత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. రామారావు హత్యపై డీజీపీని కలువనున్నట్లు కవిత తెలిపారు. హత్యా రాజకీయాలు సరికాదన్నారు. (బుధవారం) హైదరాబాద్‌లో సింగరేణి కార్మికుల సమస్యలపై సింగరేణి భవన్‌ను ముట్టడించబోతున్నామని ప్రకటించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాద్ జిల్లాలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి ఆయకట్టు స్థిరీకరించి రైతాంగానికి సాగు నీరు అందించాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల భూమి వచ్చే వరకు వారి తరఫున పోరాడుతామని స్పష్టం చేశారు. తెలంగాణలో పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని.. సీసీఐతో మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది



**గంగాధర, నవంబర్ 18 :** ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దోపిడీ చేస్తుందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ విమర్శించారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం వెంకంపల్లిలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ దళారుల బెడదను నివారించి, మద్దతు ధర అందించడం కోసం నాడు కేసీఆర్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని గుర్తు చేశారు.ప్రభుత్వమే నేరుగా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి, వారం రోజుల్లోనే బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేసిందన్నారు. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా రైతులు ఇబ్బంది పడకుండా పకడ్బందీగా కొనుగోలు చేశామన్నారు. ధాన్యం కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ప్రభుత్వం, రైస్ మిల్లర్ల ఇబ్బందితో రైతులు ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్ముకోవడానికి మొగ్గు చూపుతున్నారని దుయ్యబట్టారు.ప్రభుత్వ కొనుగోళు కేంద్రంలో ధాన్యం తూకం వేసే సమయంలోనే తరుగు పేరుతో బస్తాకు అదనంగా రెండున్నర కిలోలు తూకం వేస్తుందన్నారు. మిల్లులకు తరలించిన తర్వాత వెయిట్ లాస్ పేరుతో వారికి పది బస్తాల వరకు కట్ చేసి రైతులను దోపిడీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు.

# బ్రిలియంట్ కాలేజీలో రూ. 1.07 కోట్ల చోరీ




**హైదరాబాద్ :** హైదరాబాద్ నగర శివార్లలోని అబ్దుల్లాపూర్‌మెట్‌లోని బ్రిలియంట్ ఇంజినీరింగ్ కాలేజీలో రూ. 1.07 కోట్ల నగదు చోరీకి గురైన సంగతి తెలిసిందే. ఈ కేసులో నెల రోజుల తర్వాత ముగ్గురు దొంగలు పట్టుబడ్డారు. ఈ ముగ్గురిలో ఒకరు మైనర్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు.మంగళవారం ఉదయం కొత్తగూడ ఎక్స్ రోడ్డు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద కదలికలతో తిరుగుతున్న రాజ్ మనోహర్ పవార్(22), రితిక్ మోహితే(24), 16 ఏండ్ల బాలుడు ఉన్నారు. మరో ముగ్గురు దినేశ్ మెహితే, అరుణ్ మోహితే అలియాస్ కలూ, విలాస్ చోహన్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. రాజ్ మనోహర్‌ది గుజరాత్, రితిక్‌ది మధ్యప్రదేశ్ అని పోలీసులు తేల్చారు. రితిక్ న్యాయ విద్య అభ్యసిస్తున్నట్లు తేలింది.ఈ దోపిడీ గ్యాంగ్ నగర శివార్లలోని కాలేజీలపై కన్నేసింది. ఈ క్రమంలో అక్టోబర్ 10వ తేదీన గూగుల్ మ్యాప్ ద్వారా బ్రిలియంట్ ఇంజినీరింగ్ కాలేజీని గుర్తించి, అక్కడికి వెళ్లారు. అర్ధరాత్రి వరకు అక్కడున్న చెట్ల పొదల్లో మకాం వేశారు. అనంతరం కాలేజీలోకి చొరబడి.. అల్మారాను పగులగొట్టారు. అందులో ఉన్న రూ. 1.07 కోట్ల నగదును అపహరించారు. అనంతరం దొంగలందరూ రూ. 17.8 లక్షల చొప్పున పంచుకున్నారు. రాచకొండ పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దొంగల ఆచూకీ కోసం గాలించారు. మొత్తానికి ఇవాళ కొత్తగూడ ఎక్స్ రోడ్డులో దొంగలు పట్టుబడ్డారు. వారి నుంచి రూ. 37.05 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.

# పత్తికి మద్దతు ధర ఇవ్వాల్సిందే



**వరంగల్, నవంబర్ 18:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికిమాజీ మంత్రి హరీష్ రావువార్నింగ్ ఇచ్చారు. పత్తి రైతుకు మద్దతు ధర ఇవ్వకపోతే తెల్ల బంగారాన్ని రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలస్ ముందు పోసి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. మంగ ళవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను హరీష్ రావు, బీఆర్ఎస్ నేతలు పరిశీలించారు. అనంతరం మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ... పత్తి కొనుగోళ్లు నిలిచిపో వడంతో రైతులు మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఖరితో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. సీసీఐ తుగ్లక్ చర్యల వల్ల రైతులు రోడ్డున పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు విధిలేక దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నిలువునా ముంచుతున్నాయని మాజీ మంత్రి విమర్శించారు. రేవంత్ రెడ్డి అరవై సార్లు ఢిల్లీకి వెళ్లారని.. మూటలు పంపుతున్నారు గానీ రైతుల సమస్యలు బడేబాయ్‌కు చెప్పరా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెట్టారని.. మరి రైతులకు మద్దతు ధర ఇప్పించరా అంటూ నిలదీశారు. కపాస్ యాప్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిది మం ది తెలంగాణ బీజేపీ ఎంపీలకంటే పంటపొలాల్లో దిష్టి బొమ్మలు నయమంటూ వ్యాఖ్యలు చేశారు. విదేశాల నుంచి పత్తి దిగుమతి చేసుకునేందుకు నిబంధనలు సడలించారని.. కానీ రైతులకు మాత్రం న్యాయం చేయడం లేదని మండిప డ్డారు. ఇప్పటి వరకూ 406 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. రైతులు కన్నీళ్లు పెట్టుకుంటుంటే సీఎం రేవంత్ రెడ్డి విజయో త్సవాలు జరుపుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తుఫా నుతో పంటలు నష్టపోయిన రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని రైతులకు న్యాయం చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. కాగా.. హరీష్ రావుతో పాటు పత్తియార్డును బీఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి దయాకర్ రావు, మధుసూదనాచారి, ధర్మారెడ్డి, మాలోత్ కవిత పరిశీలించారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే రైతులకు ఇబ్బందులు



**కరీంనగర్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణగా పత్తి రైతులు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం పత్తి రైతులను ఆదుకోవాలని కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. పత్తి విక్రయాలకు సీసీఐ అనేక కొర్రీలు పెట్టిందని, వీటి గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో తాను సివిల్ సప్లయ్ మినిస్టర్‌గా పని చేసినపుడు దొడ్డు వడ్లు తీసుకోమని కేంద్రం కొర్రీలు పెడితే రాష్ట్ర కేబినెట్ మొత్తం 11 రోజులు ఢిల్లీలో ఉండి సమస్యను పరిష్కరించామని గుర్తు చేశారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఢిల్లీ వెళ్లి సీసీఐతో కొట్లాడి రాష్ట్ర రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పత్తి అమ్ముకోకుండా.. మిల్లర్లు కొనకుండా సీసీఐ అనేక కొర్రీలు పెట్టిందని, ఈ కారణంగానే జిన్నింగ్ మిల్లులు మూత పడ్డాయని అన్నారు. సీసీఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోళ్లు సరిగ్గా జరిగేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే రైతుల పక్షాన తమ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల పత్తి స్తాలు మోసుకుంటూ కలెక్టరేట్‌కు వచ్చారు. మెయిన్ గేటు వద్ద గంటపాటు ధర్నా నిర్వహించారు.. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# 200 రోజుల పాటు వారందరికీ ఫ్రీగా పాల పంపిణీ



**హైదరాబాద్, నవంబర్ 18:** తెలంగాణ లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తోంది. మరీ ముఖ్యంగా చిన్నారులు, విద్యార్థుల కోసం అనేక సంస్కరణలు అమలు చేస్తోంది. అలానే గర్భవతులు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా బలమైన పౌష్టికాహారం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటుంది. వీటితో పాటు రాష్ట్రంలో చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. దీని ద్వారా 200 రోజుల పాటు ప్రీ స్కూల్ పిల్లలందరికీ ఉచితంగా పాలు పంపిణీ చేయనుంది. ఆ వివరాలు..తెలంగాణ రాష్ట్రంలో చిన్నారుల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా ప్రీ స్కూల్ పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లోనే ఉచితంగా పాలు పంపిణీ చేయాలని భావిస్తోంది. అంటే రాష్ట్రంలో 3-6 ఏళ్ల మధ్య వయస్సు గల చిన్నారులకు ఫ్రీగా పాలు పంపిణీ చేయనున్నారు. దీనిలో భాగంగా.. సంవత్సరంలో సుమారు 200 రోజుల పాటు రోజూ 100 మి.లీ 'విజయా డెయిరీ' పాలు పంపిణీ చేయాలంటూ.. రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ శ్రుతి ఓజా ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమం అమలు చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం.. రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు.. లీటర్ 'విజయా డెయిరీ డబుల్ టోన్డ్ యూహెచ్‌టీ టెట్రా' పాల ప్యాకెట్లను పంపిణీ చేయనుంది. ఆ పాలను వేడి చేసి పంచదార లేదా బెల్లం కలిపి.. గోరు వెచ్చగా అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు అందించాల్సి ఉంటుంది. అయితే ముందుగా ములుగు జిల్లా కేంద్రంలో పైలట్ ప్రాజెక్టుగా దీన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకంపై క్షేత్రస్థాయి ఉద్యోగులు, పిల్లల తల్లిదండ్రుల నుంచి అభిప్రాయం సేకరించాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రంలో భాగంగా మంత్రి సీతక్క. సోమవారం నాడు.. ములుగులోని కృష్ణ కాలనీ ప్రీ-స్కూల్ పిల్లలకు పాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మంత్రి సీతక్క చెప్పారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఇప్పటికే అనేక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. అలానే అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలను సొంత వారిలా చూసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

## భారీ ఎన్‌కౌంటర్ వెలుగులోకి కీలక విషయాలు



**అల్లూరి జిల్లా:** మారేడుమిల్లి అడవుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌పై ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ మహేష్ చంద్రా లడ్డా వివరాలు వెల్లడించారు. ఈరోజు తెల్లవారుజామున 5 నుంచి 6 గంటల మధ్య భద్రతా బలగాలు మావోయిస్టులతో ఎదురుకాల్పులు జరిపాయని తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మొత్తం ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు ఆయన వెల్లడించారు. మృతుల్లో మావోయిస్టుల కీలక నేత హిడ్మా, అతని సతీమణి, మరొక నలుగురు మావోయిస్టులు ఉన్నారని తెలిపారు. మరో ఐదుగురు మావోయిస్టులు అక్కడి నుంచి తప్పించుకున్నారని చెప్పారు. ఇటీవల మావోయిస్టులకు సహకరిస్తున్న 31 మందిని అదుపులోకి తీసుకున్నామని, ఇంకా మరో 26 మందిని అదుపులోకి తీసుకోవాల్సి ఉందని అడిషనల్ డీజీ తెలిపారు. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టు మార్టం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టులు ఛత్తీస్‌ఘడ్‌కు చెందినవారని గుర్తించామని, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందిస్తున్నామని వెల్లడించారు.

## రాప్తాడుకు బంగారు భవిష్యత్తు



**రాప్తాడు(అనంతపురం):** రేమండ్స్ పరిశ్రమ రాకతో రాప్తాడు భవిష్యత్తుకు బంగారు బాటలు పడ్డాయని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. జాకీ పరిశ్రమ స్థానంలో రేమండ్స్ వస్త్ర పరిశ్రమ మంజూరు చేసిన నేపథ్యంలో సోమవారం రాప్తాడు సమీపంలో పరిశ్రమ ఏర్పాటుకు కేటాయించిన స్థలంలో కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞత సభ నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే పరిటాల సునీత, టీడీపీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు అంజనప్ప, ధర్మవరం నియోజకవర్గం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. ఈసందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుతూ థ్యాంకు సీఎం సార్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేశ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో సీఎం చంద్రబాబు సహకారంతో రాప్తాడులో జాకీ పరిశ్రమ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. వైసీపీ ప్రభుత్వం దాన్ని విస్మరించిందన్నారు. అప్పటి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాషరెడ్డి, అతడి సోదరుల వసూళ్ల ప్రయత్నం కారణంగా జాకీ రాప్తాడును వదిలిపోయిందన్నారు. మళ్లీ టీడీపీ అధికారంలోకి రాగానే అదే కంపెనీ లేక ఇతర కంపెనీలను తీసుకొస్తామని ఎన్నికల ప్రచారంలో వాగ్దానం చేశామన్నారు. ఆ మేరకు ప్రముఖ వస్త్ర కంపెనీ రేమండ్స్ రూ.497కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందన్నారు. పరిశ్రమ ఏర్పాటైతే 4వేల మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీలో హై అలర్ట్ ఏలూరులో 15 మంది మావోయిస్టు అరెస్టు!



**కాకినాడ జిల్లా:** వోయిస్టుల కదలికలతో ఏపీలో హై అలర్ట్ కొనసాగుతోంది. అడవిలో నుంచి ఏపీకి వచ్చిన మావోయిస్టుల కోసం భద్రతాబలగాల గాలింపు చర్యలు చేపట్టాయి. ఇప్పటికే విజయవాడలో 31 మంది మావోయిస్టులను అరెస్టు చేసిన పోలీసులు.. ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అల్లూరి జిల్లాల్లో సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే కాకినాడ జిల్లా కొప్పవరంలో ఇద్దరు మావోయిస్టులను అరెస్టుచేశారు. అలాగే ఏలూరులో 15 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అల్లూరి జిల్లాలో మంగళవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌పై ఏపీ ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర కీలక ప్రకటన చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని పరిణామాలతో మావోయిస్టులు ఏపీకి రావాలని చూస్తున్నారని మహేశ్ చంద్ర తెలిపారు. మావోయిస్టు కార్యకలాపాలపై నిఘా ఉంచామని పేర్కొన్నారు. మావోయిస్టుల కదలికలపై ఇంటెలిజెన్స్ నుంచి రెండు రోజుల క్రితం పక్కా సమాచారం వచ్చిందని చెప్పారు. మావోయిస్టులు ఏపీ నుంచి కార్యకలాపాలను తిరిగి ప్రారంభించాలని చూశారని వెల్లడించారు. ఈ క్రమంలోనే మంగళవారం ఉదయం 6.30-7.00 గంటల మధ్య భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయని తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత హిడ్మా, ఆయన సతీమణి సహా ఆరుగురు మావోయిస్టులు మరణించారని పేర్కొన్నారు. అలాగే ఏపీలోని ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ జిల్లాల్లో 31 మంది మావోయిస్టులను అరెస్టు చేశామని మహేశ్ చంద్ర తెలిపారు. అరెస్టయిన వారిలో 9 మంది మావోయిస్టులు కేంద్ర కమిటీ సభ్యుడు దేవ్‌జీ అనుచరులుగా వెల్లడించారు. మిగిలినవారంతా సౌత్ బస్తర్ జోనల్ కమిటీ సభ్యులు అని

## వైకుంఠ ద్వార దర్శనంపై టీటీడీ కీలక నిర్ణయం



**తిరుమల :** శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్.. వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా డిసెంబర్ 30వ తేదీ నుంచి పదిరోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించాలని నిర్ణయం తీసుకున్నామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ఈసారి సామాన్య భక్తులకే అధిక ప్రాధాన్యత కల్పించినట్లు స్పష్టం చేశారు. వైకుంఠ ద్వార దర్శనానికి పది రోజుల్లో 182 గంటల దర్శన సమయం ఉండగా.. అందులో 164 గంటలు సాధారణ భక్తులకే ప్రత్యేకంగా కేటాయించినట్లు టీటీడీ తెలిపారు. మొదటి మూడు రోజుల పాటు రూ.300, శ్రీవాణి దర్శనాలు రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జనవరి 2 నుంచి 8వ తేదీ వరకు 15 వేల రూ.300 దర్శన టికెట్లు, వెయ్యి శ్రీవాణి దర్శన టికెట్లను రెగ్యులర్ పద్ధతిలో కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఇక తొలి మూడు రోజులు ( డిసెంబర్ 30, 31, జనవరి 1వ తేదీ) ఈ డిప్ ద్వారా దర్శనాలకు అనుమతించనున్నారు. ఈ టికెట్లకు సంబంధించిన నవంబర్ 27 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ అవకాశం కల్పించనున్నారు. డిసెంబర్ 2వ తేదీన లాటరీ విధానంలో ఎంపికైన వారికి టోకెన్లు జారీ చేస్తారు. స్థానికుల కోసం కూడా ఈసారి ప్రత్యేక కేటాయింపులు చేశారు. జనవరి 6, 7, 8వ తేదీల్లో రోజుకు 5వేల టోకెన్లు కేటాయించనున్నారు. వైకుంఠ ద్వార నేపథ్యంల రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనం, ప్రత్యేక దర్శనం రద్దు చేసినట్లు టీటీడీ తెలిపింది..

# బిహార్‌కు సీఎం చంద్రబాబు, లోకేశ్



**అమరావతి, నవంబర్ 18:** బిహార్ ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ మరోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అందుకు ముహూర్తం ఖరారు అయింది. సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలని సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు ఆహ్వానం అందింది. నవంబర్ 20వ తేదీన వీరు బిహార్ వెళ్లనున్నారు. బిహార్ రాజధాని పాట్నాలో జరిగే సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే తరఫున ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆ రాష్ట్ర పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సంబంధించిన వివరాలను బిహార్‌లోని పారిశ్రామికవేత్తలకు మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా వివరించారు. 243 అసెంబ్లీ స్థానాలు ఉన్న బిహార్ అసెంబ్లీకి రెండు విడతలుగా.. నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల ఫలితాలను నవంబర్ 14వ తేదీన లెక్కించారు. ఈ ఎన్నికల్లో బిహార్ ఓటరు ఎన్డీయేకు వరుసగా మరోసారి పట్టం కట్టాడు. జేడీ (యూ) అధినేత నితీశ్ కుమార్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. అందుకోసం రాజధాని పాట్నాలో ఏర్పాట్లు చకచకా సాగుతు న్నాయి. ఈ సీఎం నితీశ్ ప్రమాణ స్వీకార కార్యక్ర మా నికి.. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల పార్టీల అధినేతలు, మిత్రపక్షాలతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతోపాటు ఆయన కేబినెట్ సహచరులంతా హాజరువుతారని సమాచారం. సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రముఖులు వస్తుండడంతో.. పాట్నాలో భారీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## విజయవాడలో కలకలం 28 మంది మావోయిస్టుల అరెస్ట్



**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్‌లో చాలాకాలం తర్వాత మావోయిస్టుల అలజడి రేగింది. ఆపరేషన్ కగార్‌తో వరుస ఎన్ కౌంటర్లు, అగ్రనేతల మృతితో ఛత్తీస్‌గఢ్ నుంచి మావోయిస్టులు ఆంధ్రప్రదేశ్ వైపు వచ్చారన్న సమాచారంతో కొంతకాలంగా పోలీసులు నిఘా పెట్టారు. మావోయిస్టులు ఉన్నారన్న పక్కా సమాచారంతో విజయవాడ, కాకినాడ నగరాల్లో సోదాలు నిర్వహించారు. ఇప్పటి వరకు 31 మంది మావోయిస్టులను అరెస్టు చేసినట్లు ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేష్‌చంద్ర లడ్హా తెలిపారు. విజయవాడ న్యూ ఆటోనగర్‌ను మావోయిస్టులు షెల్టర్ జోన్‌గా మార్చుకున్నారన్న పక్కా సమాచారంతో ఈ ఉదయం నుంచి కేంద్ర బలగాలు, ఆక్టోపస్, స్థానిక పోలీసులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. దాదాపు రెండు, మూడు బస్సుల్లో పోలీసుల బలగాలు వచ్చిన ఈ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. నాలుగు అంతస్తుల భవనాన్ని పోలీసులు చుట్టుముట్టారు. చుట్టుపక్కల ఉన్న దుకాణాలు, పరిశ్రమలను మూసివేసి తనిఖీలు చేపట్టారు. సోదాల్లో 28 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశారు. వీరంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిగా పోలీసులు చెబుతున్నారు. నలుగురు కీలక నేతలు ఉన్నట్లు చెబుతున్నారు. మావోయిస్టుల్లో 12 మంది మహిళలు కూడా ఉన్నారు. మావోయిస్టులకు షెల్టర్ జోన్‌గా ఏపీ : ఛత్తీస్‌గఢ్‌లో పెద్దఎత్తున జరుగుతున్న కూంబింగ్‌తో అక్కడి నుంచి మావోయిస్టులు షెల్టర్ జోన్‌గా ఏపీకి వచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో విజయవాడ లాంటి నగరాల్లో మావోయిస్టుల అలజడి గతంలో ఎన్నడూ లేదు. అందుకే ఎవరికి అనుమానం రాదనే ఉద్దేశంతో ఇక్కడ షెల్టర్ జోన్ ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఆటోనగర్‌లో చాలా మంది వలస కూలీలు వచ్చి కర్మాగారాల్లో పనిచేస్తుంటారు. ప్రత్యేకంగా బిహార్, ఛత్తీస్‌గఢ్ నుంచి ఇక్కడి వస్తున్నందున ఎవరికీ అనుమానం రాదని అందుకే దీన్ని సురక్షిత ప్రాంతంగా భావించినట్లు తెలుస్తోంది. గత కొద్ది కాలంగా వీరు ఇక్కడ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇక్కడ షెల్టర్ జోన్ ఎవరు ఇచ్చారు. మావోయిస్టులకు ఎవరైనా సానుభూతిపరులు ఉన్నారా అనే కోణంలోనూ పోలీసులు ఆరా తీస్తున్నారు. మావోయిస్టులు 4 చోట్ల డంప్‌లు ఏర్పాటు చేశారన్న సమాచారంతో పోలీసులు గాలిస్తున్నారు. డంప్‌ల స్వాధీనం కోసం గాలిస్తున్నారు."మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు చనిపోయారు. కృష్ణా జిల్లా, విజయవాడ, కాకినాడలో మావోయిస్టులను అరెస్టు చేశాం. మొత్తం 31 మంది మావోయిస్టులను అరెస్టు చేశాం. అరెస్టైన వారిలో 9 మంది సెంట్రల్ కమిటీ సభ్యులు ఉన్నారు. ఈరోజు ఉదయం 6.30 నుంచి 7 గంటల సమయంలో ఎన్‌కౌంటర్ జరిగింది. రెండ్రోజులుగా ఇంటలిజెన్స్ సమాచారంతో గాలింపు చర్యలు విస్తృతం చేశాం." -ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేష్ చంద్ర లడ్హా అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎన్?కౌంటర్? : అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఇందులో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఎదురు కాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా అలియాస్? సంతోష్?, ఆయన భార్య రాజే అలాగే చెల్లూరి నారాయణ అలియాస్? సురేశ్?, టెక్ శంకర్, మల్లా, దేవే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

## హైదరాబాద్‌లో వైసీపీ కీలక నేత అరెస్ట్



**హైదరాబాద్:** హైదరాబాద్ లో ఏపీకి చెందిన వైఎస్సార్‌సీపీ నేత అరెస్ట్ అయ్యారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కారుమూరు వెంకట్‌రెడ్డిని తాడిపత్రి పోలీసులు అరెస్ట్ చేసి తీసుకెళ్లారు. ఆయన్ను హైదరాబాద్ నుంచి ఏపీకి తరలిస్తున్నారు. ఏపీలో వెంకట్‌రెడ్డిపై పలు కేసులు నమోదైనట్లు తెలుస్తోంది. ఈ నెల 14న తిరుమల పరకామణి కేసులో ఫిర్యాదుదారు, టీటీడీ మాజీ విజిలెన్స్ అధికారి సతీశ్‌కుమార్ అనుమానాస్పద మృతి కలకలం రేపింది. అనంతపురం తాడిపత్రి సమీపంలో రైల్వేట్రాక్ పక్కన అనుమానాస్పద స్థితిలో ఆయన మృతదేహం కనిపించింది.. ఆయన హత్యకు గురయ్యారని పోలీసులు చెబుతున్నారు. సతీశ్ కుమార్ కేసులో ఏపీ పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కారుమూరు వెంకట్‌రెడ్డి సీఎం చంద్రబాబుపై, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేలా అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలు వచ్చాయి. అలాగే గత నెలలో కర్నూలు ట్రావెల్స్ బస్సులో ప్రమాద ఘటనలో 19మంది చనిపోయారు. ఈ ఘటన జరిగిన తర్వాత కారుమూరు వెంకట్‌రెడ్డి ఓ టీవీ ఛానల్ డిబేట్‌లో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తాడిపత్రిలో టీడీపీ నేత ప్రసాదనాయుడు వెంకట్‌రెడ్డిపై రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారట. తాడిపత్రి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి.. వెంకట్‌రెడ్డి మొబైల్ సిగ్నల్ ఆధారంగా హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఉన్నట్లు గుర్తించారు. ఆయన మెరీనా స్కైస్ అపార్ట్‌మెంట్‌లో ఉన్నట్లు గుర్తించి అరెస్ట్ చేశారు. ఇటీవల కర్నూలు ట్రావెల్స్ బస్సు ప్రమాదంపై అభ్యంతరకరంగా వ్యాఖ్యలు, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వైఎస్సార్‌సీపీ నేతలపై కూడా కేసులు నమోదు చేశారు పోలీసులు. ఈ క్రమంలో వారికి నోటీసులు అందజేసి విచారణకు పిలిచి ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ నేతలు శ్యామల, పూడి శ్రీహరితో పాటుగా పలువుర్ని ప్రశ్నించారు. తాజాగా కారుమూరు వెంకట్‌రెడ్డిని కూడా ఈ కేసులో అరెస్ట్ చేశారా?.. సతీశ్‌కుమార్ మరణంపై చేసిన వ్యాఖ్యల కేసులో అరెస్ట్ చేశారా అన్నది చూడాలి. అయితే కారుమూరు వెంకట్‌రెడ్డి అరెస్ట్‌పై తాడిపత్రి పోలీసులు క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.

## సీఐఐ సమ్మిట్‌లో ఆ జిల్లాకు వేల కోట్ల పెట్టుబడులు



**విశాఖపట్నం :** విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సమ్మిట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రికార్డు స్థాయిలో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. సీఎం చంద్రబాబు పాలనా దక్షతకు ఈ పెట్టుబడుల ప్రవాహం నిదర్శనమని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతు లు కొనియాడారు. ఈ పెట్టుబడుల్లో నెల్లూరు జిల్లాకు పారిశ్రా మికంగా భారీగా లబ్ధి చేకూరనుంది. ఈ సదస్సు విజయవంతం కావడంతో ప్రభాకర్ రెడ్డి దంపతులు తమ నివాసంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్, మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి వల్లే ఈ సీఐఐ సమావేశం విజయవంతమైందని ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం తొలుత రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులను అంచనా వేస్తే, అంతకుమించి రూ.13,25,716 లక్షల కోట్ల పెట్టుబ డులకు ఎంవోయూలు కుదుర్చుకోవడం దేశంలోనే అత్యధిక మని, ఇది గొప్ప విషయమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో దాదాపు 16 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. పేపర్లపై కాకుండా నేలపై శంకుస్థాపనలు చేసి, ఆ కంపెనీలను పూర్తి చేసేలా ఫాలోఅప్ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లాకు రూ.6,815 కోట్ల పెట్టుబడులురాష్ట్ర స్థాయి పెట్టుబడులతో పాటు జిల్లా స్థాయిలో కూడా భారీగా అభివృద్ధి జరగనుందని ఎంపీ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు జిల్లాకు మొత్తం రూ.6, 815 కోట్ల పెట్టుబడుల ద్వారా 4,800 మందికి ఉద్యోగాలు రానున్నట్లు తెలిపారు. ఈ పెట్టుబడుల్లో ప్రముఖంగా జేఎం బాక్సీ గ్రూప్ సంస్థ రూ.3 వేల కోట్లతో మెరైన్ సర్వీస్, లాజిస్టిక్స్, పోర్ట్ బేస్డ్ కంపెనీని ఏర్పాటు చేయనుండగా దీని ద్వారా 3 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అలాగే ఇండోసోల్ కంపెనీ రూ.2,200 కోట్లతో ఏర్పాటు కానుంది. ఐటీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించిన ఆర్‌సీఆర్‌టీ కంపెనీ రూ.1615 కోట్లు పెట్టుబడులు పెట్టనుండగా.. దీని ద్వారా 1300 మంది ఉద్యోగాలు పొందుతారని వివరించారు. త్వరలోనే గ్లాస్ తయారీ కంపెనీలు కూడా జిల్లాకు రాబోతున్నాయని ఆయన ప్రకటించారు. పాలనా దక్షత %-% దార్శనికతగత ప్రభుత్వ విధానాల కారణంగా రాష్ట్రం వదిలి వెళ్లిపోయిన ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్, లూలూ, బి.ఆర్. షెట్టి గ్రూప్, టైటాన్ వంటి ప్రముఖ పరిశ్రమలు తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయంటే అది సీఎం చంద్రబాబు నాయుడు పాలనా నైపుణ్యం అని ఎంపీ కొనియాడారు. ఇతర రాష్ట్రాలు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి ఆలోచిస్తుంటే, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు రాష్ట్రాన్ని తీసుకువెళుతున్నారని ఆయన వివరించారు. 2029 నాటికి రాష్ట్రాన్ని దేశంలోనే తొలిస్థానంలో ఉండేలా అభివృద్ధి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఏయ్ నువ్వెందుకు వచ్చావ్ ఎవడు రమ్మన్నాడు



**విశాఖపట్నం:** సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మరోసారి కోపగించుకున్నారు. సాధారణంగా ఎప్పుడూ ఉల్లాసం గా, ఉత్సాహంగా కనిపిస్తుంటారు బాలయ్య. అలాంటి బాలయ్య కు కోపం వస్తే ఎలాం ఉంటుందో అందరికీ తెలిసిన సంగతే. ఆగ్రహంతో ఊగిపోతుంటారు. అయితే బాలకృష్ణ ఎంత కోప్పడినా. అది మా బాలయ్య ప్రేమ అంటూ మురిసిపోతుంటారు. బాలకృష్ణ కోపానికి సంబంధించి గతంలో ఎన్నో ఘటనలు చూశాం. తాజాగా మరోసారి ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. విశాఖపట్నం విమానాశ్రయంలో ఈ ఘటన జరిగింది. అయితే ఏం జరిగిందనే దానిపై క్లారిటీ లేదు కానీ.. ఓ వ్యక్తిని చూసి బాలయ్య చిందులేశారు. నువ్వెందుకు వచ్చావ్ ఇక్కడికీ అంటూ కోపంతో ఊగిపోయారు. నిన్ను ఇక్కడికి ఎవడు రమ్మన్నాడు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వెళ్లిపో.. సాయంత్రం కూడా వాడు కనిపించకూడదు అంటూ పక్కనున్న వారికి సూచించారు. అయితే ఎవరా వ్యక్తి.. ఏం జరిగిందనేదీ తెలియడం లేదు కానీ.. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే తనను పలకరించడానికి వచ్చిన మహిళలతో అభిమానంగా మాట్లాడారు బాలకృష్ణ. సెల్ఫీలు కూడా దిగారు. మరోవైపు బాలకృష్ణ నటిస్తున్న లేటెస్ట్ మూవీ అఖండ 2 తాండవం.. డిసెంబర్ నెలలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్స్ నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే అఖండ 2 టీమ్ విశాఖలో ఈవెంట్ నిర్వహిస్తోంది. ఈ ఈవెంట్ కోసం నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీనివాస్, నిర్మాత రామ్ ఆచంట విశాఖకు చేరుకున్నారు. ఎయిర్‌పోర్టులో ఈ ఘటన చోటుచేసుకుంది. మరోవైపు విశాఖ చేరుకున్న బాలకృష్ణ.. సింహాచలం అప్పన్నను దర్శించుకున్నారు. డైరెక్టర్ బోయపాటి శ్రీను, ప్రొడ్యూసర్ రామ్ ఆచంటతో కలిసి సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారినిదర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయానికి వచ్చిన అఖండ 2 చిత్ర బృందానికి ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. బృందం ప్రదక్షిణలు చేసింది. ఆ తరువాత శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి మూల విరాట్టును దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సినిమా యూనిట్‌కు వేద ఆశీర్వచనం అందించారు. మరోవైపు అఖండ 2 సినిమాలోని తాండవం పాట ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. దీనికి మంచి స్పందన లభిస్తోంది.

# ఐపీఎల్ హిస్టరీలో అత్యధిక వేతనం వీళ్లదే



ఐపీఎల్ కేవలం క్రికెటర్లకు అపారమైన కీర్తిని మాత్రమే కాకుండా, గణనీయమైన ఆర్థిక స్థిరత్వాన్ని కూడా ఇస్తుంది అనడానికి ఈ లెక్కలు నిదర్శనం. ముఖ్యంగా, భారత ఆటగాళ్లు తొలి నాలుగు స్థానాల్లో ఉండటం ఈ లీగ్‌లో దేశీయ సూపర్ స్టార్ల ప్రాధాన్యతను స్పష్టం చేస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ కేవలం ఆట మాత్రమే కాదు, క్రికెటర్లకు భారీగా జీతాలిచ్చే వేదిక. 2026 సీజన్ వరకు ఆటగాళ్లు అందుకున్న జీతాల ఆధారంగా అత్యధిక ఆదాయం పొందిన క్రికెటర్ల జాబితాను ఓసారి చూద్దాం. ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన ఆటగాళ్లు, వారి ఆదాయ వివరాలు ఎలా ఉన్నాయంటే. ఇండియన్ ప్రీమియర్ లీగ్ కేవలం ఆట మాత్రమే కాదు, క్రికెటర్లకు భారీగా జీతాలిచ్చే వేదిక. 2026 సీజన్ వరకు ఆటగాళ్లు అందుకున్న జీతాల ఆధారంగా అత్యధిక ఆదాయం పొందిన క్రికెటర్ల జాబితాను ఓసారి చూద్దాం. ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన ఆటగాళ్లు, వారి ఆదాయ వివరాలు ఎలా ఉన్నాయంటే.1. రోహిత్ శర్మ: రూ. 210.9 కోట్లు: భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, ముంబై ఇండియన్స్ ఐదుసార్లు టైటిల్ గెలిచిన మాజీ సారథి రోహిత్ శర్మ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. లీగ్‌లో ఆయన సుదీర్ఘ కాలం, నాయకత్వం, స్థిరమైన ప్రదర్శనతో ఇలాంటి భారీ జీతాన్ని అందుకున్నాడు.1. రోహిత్ శర్మ: రూ. 210.9 కోట్లు: భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, ముంబై ఇండియన్స్ ఐదుసార్లు టైటిల్ గెలిచిన మాజీ సారథి రోహిత్ శర్మ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. లీగ్‌లో ఆయన సుదీర్ఘ కాలం, నాయకత్వం, స్థిరమైన ప్రదర్శనతో ఇలాంటి భారీ జీతాన్ని అందుకున్నాడు.2. విరాట్ కోహ్లి: రూ. 209.2 కోట్లు: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మాజీ కెప్టెన్, స్టార్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లి స్వల్ప తేడాతో రెండవ స్థానంలో ఉన్నాడు. లీగ్‌లో ఒకే ఫ్రాంచైజీకి అత్యంత ఎక్కువ కాలం ఆడిన ఆటగాళ్లలో ఆయన ఒకడిగా నిలిచాడు.2. విరాట్ కోహ్లి: రూ. 209.2 కోట్లు: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మాజీ కెప్టెన్, స్టార్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లి స్వల్ప తేడాతో రెండవ స్థానంలో ఉన్నాడు. లీగ్‌లో ఒకే ఫ్రాంచైజీకి అత్యంత ఎక్కువ కాలం ఆడిన ఆటగాళ్లలో ఆయన ఒకడిగా నిలిచాడు.3. ఎం.ఎస్. ధోని: రూ. 192.84 కోట్లు: చెన్నై సూపర్ కింగ్స్ కి ఐదు టైటిల్స్‌ను అందించిన 'కెప్టెన్ కూల్' ఎం.ఎస్. ధోని మూడవ స్థానంలో నిలిచాడు. అతని అపారమైన అనుభవం, నాయకత్వ సామర్థ్యం, ఆటపై ప్రభావం ఆయన వేతనాన్ని భారీగా పెంచేలా చేశాయి.3. ఎం.ఎస్. ధోని: రూ. 192.84 కోట్లు: చెన్నై సూపర్ కింగ్స్ కి ఐదు టైటిల్స్‌ను అందించిన 'కెప్టెన్ కూల్' ఎం.ఎస్. ధోని మూడవ స్థానంలో నిలిచాడు. అతని అపారమైన అనుభవం, నాయకత్వ సామర్థ్యం, ఆటపై ప్రభావం ఆయన వేతనాన్ని భారీగా పెంచేలా చేశాయి.4. రవీంద్ర జడేజా: రూ. 139.01 కోట్లు: చెన్నై సూపర్ కింగ్స్ , భారత జట్టు స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా నాలుగవ స్థానంలో నిలిచాడు. ఆయన ఆల్‌రౌండ్ నైపుణ్యాలు – బౌలింగ్, బ్యాటింగ్, అద్భుతమైన ఫీల్డింగ్ – జట్టుకు ఆయన విలువను పెంచాయి.4. రవీంద్ర జడేజా: రూ. 139.01 కోట్లు: చెన్నై సూపర్ కింగ్స్ , భారత జట్టు స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా నాలుగవ స్థానంలో నిలిచాడు. ఆయన ఆల్‌రౌండ్ నైపుణ్యాలు – బౌలింగ్, బ్యాటింగ్, అద్భుతమైన ఫీల్డింగ్ – జట్టుకు ఆయన విలువను పెంచాయి.5. సునీల్ నరైన్: రూ. 125.25 కోట్లు: కోల్‌కతా నైట్ రైడర్స్ వెస్టిండీస్ మిస్టరీ స్పిన్నర్ సునీల్ నరైన్ ఈ జాబితాలో ఐదవ స్థానంలో ఉన్నాడు. విదేశీ ఆటగాళ్లలో అత్యధిక ఆదాయం పొందినవారిలో ఆయన ఒకరు కావడం విశేషం.5. సునీల్ నరైన్: రూ. 125.25 కోట్లు: కోల్‌కతా నైట్ రైడర్స్ వెస్టిండీస్ మిస్టరీ స్పిన్నర్ సునీల్ నరైన్ ఈ జాబితాలో ఐదవ స్థానంలో ఉన్నాడు. విదేశీ అత్యధిక ఆదాయం పొందినవారిలో ఆయన ఒకరు కావడం విశేషం.

# టెస్టు క్రికెట్‌ను నాశనం చేశారు: భజ్జీ



కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో టీమిండియా పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత మాజీ ఆఫ్‌స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఈ విషయంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. టెస్టు క్రికెట్‌పే నాశనం చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని స్వదేశంలోనే ఛేదించలేకపోవడం ఏంటని ప్రశ్నించాడు.వాళ్లు టెస్టు క్రికెట్‌ను సర్వనాశనం చేశారు. చాలా ఏళ్లుగా చూస్తున్నా. పేలవమైన పిచ్‌లు తయారు చేస్తున్నారు. ప్రత్యర్థులు వికెట్లు తీసుకున్నప్పటికీ.. జట్టు గెలుస్తోంది కాబట్టి ఎవ్వరూ ఈ పిచ్‌ల గురించి మాట్లాడట్లేదు. ఈ వికెట్ల వల్ల ఎవరో గొప్ప వాళ్లు అవుతున్నారు. అంతా బాగుందని అందరూ అనుకుంటూ వచ్చారు. కానీ ఈ విధానం ఇప్పుడు మొదలైంది కాదు. చాలా ఏళ్లుగా ఇలాంటి పిచ్‌లను తయారు చేస్తున్నారు. ఇలా క్రికెట్ ఆడటం తప్పు. ఈ వికెట్లపై ఆడి క్రికెట్‌లో ప్రగతి సాధించలేం. గెలుస్తున్నాం.. కానీ ఎలాంటి ప్రయోజనం లేదు. క్రికెటర్లు కూడా ఎదగట్లేదు' అని భజ్జీ వివరించాడు. కాగా తొలి టెస్ట్ ఓడిన తర్వాత 'రిప్ టెస్ట్ క్రికెట్' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన విషయం తెలిసిందే. హర్భజన్ టీమిండియా తరపున 103 టెస్టుల్లో 417 వికెట్లు పడగొట్టారు.ఆ స్థానం ఎవరిది?తొలి టెస్ట్ గెలవడంతో సౌతాఫ్రికా 1-0 తేడాతో ఆధిక్యంలో ఉంది. రెండో టెస్టు అయినా టీమిండియా గెలవాలని చూస్తోంది. గెలిచినా సిరీస్ దక్కదు.. కానీ డ్రాగా ముగుస్తుంది. కాగా రెండో టెస్ట్ నవంబర్ 22(శనివారం)న గువాహటి వేదికగా జరగనుంది. మెడ నొప్పితో రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఈ టెస్టుకు కూడా అందుబాటులో ఉండకపోవచ్చు. దీంతో ఈ స్థానంలో సాయి సుదర్శన్ లేదా దేవదత్ పడిక్కల్‌ను ఆడించే అవకాశం ఉంది.

# కెప్టెన్‌లకు ఒత్తిడి ఎక్కువ: కేఎల్ రాహుల్




ఐపీఎల్ టోర్నీపై స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. గతేడాది ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు నాయకత్వం వహించిన కేఎల్.. ఈ టోర్నీ ఆడటంలో ఉన్న సవాళ్లను వివరించాడు. ఆటపై అవగాహన లేని ఐపీఎల్ యజమానులకు జవాబుదారీగా ఉండాలని తెలిపాడు. ఈ విషయంలో కెప్టెన్లు తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటారని వెల్లడించాడు.'ఐపీఎల్‌లో కెప్టెన్‌గా నేను ఎంతో కష్టపడ్డాను. సారథిగా ఉన్న వ్యక్తి ఎన్నో సమావేశాలు, సమీక్షల్లో పాల్గొనాల్సి ఉంటుంది. యాజమాన్య స్థాయిలో ఉన్నవారికి వివరణలు ఇవ్వాల్సి ఉంటుంది. ఐపీఎల్ సీజన్ ముగిసేనాటికి నేను పది నెలల అంతర్జాతీయ క్రికెట్ ఆడటం కంటే మానసికంగా, శారీరకంగా చాలా కుంగిపోయానని గ్రహించాను. కోచ్‌లు, కెప్టెన్‌లను నిరంతరం చాలా ప్రశ్నలు అడుగుతారు. ఆ మార్పు ఎందుకు చేశారు? ఆ వ్యక్తి తుది జట్టులో ఎందుకు ఆడాడు? ప్రత్యర్థి జట్టు 200 పరుగులు చేస్తే మనం కనీసం 120 రన్స్ ఎందుకు చేయలేదు? ఆ జట్టు బౌలర్లు ఎక్కువ స్పిన్ ఎలా వేయగలుగుతున్నారు?... ఇలా బోలెడు ప్రశ్నలు అడుగుతారు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇలా ఉండదు. ఎందుకంటే అక్కడ ఉన్న కోచ్‌లకు ఏం జరుగుతుందో తెలుసు. ఆట గురించి అవగాహన ఉంటుంది. కాబట్టి ఎందుకు విఫలమయ్యామని చెప్తే వారు అర్థం చేసుకుంటారు. కొన్నిసార్లు అన్ని విభాగాల్లో రాణించినా.. మ్యాచ్‌లో విజయం సాధిస్తామన్న గ్యారంటీ ఇవ్వలేం. కాబట్టి క్రీడేతర నేపథ్యం నుంచి వచ్చిన వ్యక్తులకు వివరించడం చాలా కష్టం' అని కేఎల్ రాహుల్ వివరించాడు.లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు కేఎల్ రాహుల్.. 2022-2024 మధ్య కెప్టెన్‌గా ఉన్న సంగతి తెలిసిందే. తొలి రెండు సీజన్లలో జట్టు ప్లే ఆఫ్స్‌నకు చేరగా.. 2024లో ఏడో స్థానంలో నిలిచింది. ఆ సీజన్‌లో ఓ మ్యాచ్‌లో లఖ్‌నవూ ఓడిపోయిన తర్వాత కేఎల్ రాహుల్‌తో ఎల్ఎస్‌జీ ఓనర్ సంజీవ్ గోయెంకా సీరియస్‌గా మాట్లాడాడు. రాహుల్ వివరణ ఇచ్చే ప్రయత్నం చేసినా గోయెంకా తన వాదన కొనసాగించాడు. అప్పట్లో ఈ వీడియోలు వైరలయ్యాయి. తర్వాత రాహుల్ మెగా వేలంలో పాల్గొనగా ఢిల్లీ క్యాపిటల్స్ దక్కించుకుంది.

# 7 నుండి 15 ఏళ్ల పిల్లల ఆధార్‌పై కీలక నిర్ణయం




పిల్లల కోసం ఆధార్ బయోమెట్రిక్‌లను అప్‌డేట్ చేసే ప్రక్రియను సులభతరం చేయడానికి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ప్రవర్తనా పరిశోధన సంస్థ అయిన బిహేవియరల్ ఇన్‌సైట్స్ లిమిటెడ్ తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం 5 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రతి బిడ్డకు అవసరమైన తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ మెరుగుపరచడంపై దృష్టి పెడుతుంది. ఈ అప్‌డేట్‌లో కొత్త వేలిముద్రలు, ఐరిస్ స్కాన్‌లు, ఫోటోలను జోడించడం జరుగుతుంది.తల్లిదండ్రులు బయోమెట్రిక్ అప్‌డేట్స్ ఎందుకు ఆలస్యం చేస్తారు? గమనించిన దాని ప్రకారం.. చాలా మంది తల్లిదండ్రులు గందరగోళం, జ్ఞానం లేకపోవడం లేదా అసౌకర్యం కారణంగా తమ పిల్లల బయోమెట్రిక్‌లను సకాలంలో అప్‌డేట్ చేయడం లేదు. దీని ఫలితంగా చాలా మంది పిల్లలు ఆధార్ సంబంధిత సేవలను పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తల్లిదండ్రులు అప్‌డేట్‌లను ఆలస్యం చేయడానికి గల కారణాలను అర్థం చేసుకోవడానికలిసి పని చేస్తుంది. కుటుంబాలు సకాలంలో అప్‌డేట్‌లను పూర్తి చేయడంలో సహాయపడటానికి నిపుణులు సాధారణ నోటిఫికేషన్‌లు, రిమైండర్‌లు, కమ్యూనికేషన్ సాధనాలను అభివృద్ధి చేస్తారు.ఫీజు మినహాయింపు:పిల్లల బయోమెట్రిక్ అప్‌డేట్‌లను ప్రోత్సహించడానికి%×% 7 నుండి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఒక సంవత్సరం పాటు అప్‌డేట్ రుసుమును పూర్తిగా మాఫీ చేసింది. ఈ మినహాయింపు అక్టోబర్ 1, 2025 నుండి అమలులోకి వస్తుంది. ఈ చర్య లక్షలాది కుటుంబాలకు ముఖ్యంగా ఫీజుల కారణంగా అప్‌డేట్‌లను వాయిదా వేసిన వారికి ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ తాత్కాలిక మినహాయింపు తల్లిదండ్రులుని సకాలంలో పూర్తి చేసేలా ప్రోత్సహించడానికి ఉద్దేశించింది.ఈ చొరవ ఎందుకు ముఖ్యమైనది?మానవ ప్రవర్తనను అర్థం చేసుకోవడంతో సాంకేతికతను కలపడం వల్ల ఆధార్ సేవలు మెరుగుపడతాయని, వాటిని మరింత యూజర్ ఫ్రెండ్లీగా మారుస్తాయని భువనేష్ కుమార్ అన్నారు. కుటుంబాలకు అనుభవాన్ని సులభతరం చేయడానికి, పిల్లల ఆధార్ రికార్డులు ఖచ్చితంగా ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు చెప్పారు. అప్‌డేట్ చేసుకునేందుకు ఆధార్ సెంటర్లను సందర్శించాలని ఆయన సూచించారు.

# గోల్డెన్ న్యూస్ అంటే ఇది భారీగా పడిపోయిన బంగారం, వెండి ధరలు



గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు షాకిస్తున్నాయి. ఇటీవల కాలంలో బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరిన విషయం తెలిసిందే.. ఏకంగా లక్షా 30 వేల మార్క్ దాటి పరుగులు పెట్టిన ధరలు.. ఆ తర్వాత 10 వేల వరకు తగ్గాయి.. అయితే.. తగ్గినట్లే తగ్గిన బంగారం ధరలు.. మళ్లీ పెరిగాయి.. ఈ క్రమంలోనే.. మళ్లీ బంగారం వెండి ధరలు తగ్గుముఖం పట్టాయి.. గత నాలుగు రోజులుగా బంగారం, వెండి ధరలు తగ్గుతున్నాయి. రెండు రోజుల్లోనే బంగారం పై రూ.2వేల వరకు ధర తగ్గింది. తాజాగా.. మంగళవారం ఉదయం బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి.. బంగారం 10 గ్రాములపై రూ.1740 మేర ధర తగ్గగా.. వెండి కిలోపై రూ.5వేల వరకు ధర తగ్గింది. అయితే.. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామాల ప్రకారం.. పసిడి, వెండి ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.. వాస్తవానికి బంగారం, వెండి ధరల్లో నిత్యం హెచ్చు తగ్గులు చోటుచేసుకుంటాయి.. ఒక్కో రోజు బంగారం, వెండి ధర తగ్గితే.. మరికొన్ని రోజులు పెరుగుతాయి..పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. మంగళవారం (నవంబర్ 18 2025) ఉదయం నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి.24 క్యారెట్ల బంగారం 10 గ్రాములపై రూ.1,740 మేర ధర తగ్గి రూ.1,23,660 గా ఉంది.22 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాములపై రూ.1600 మేర ధర తగ్గి రూ.1,13,350 గా ఉంది.వెండి కిలోపై రూ.5వేల మేర ధర తగ్గి రూ.1,62,000 లుగా ఉంది.తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఇలా.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,660 ఉండగా.. 22 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.1,13,350 ఉంది.. కిలో వెండి ధర రూ.1,70,000 ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,23,660, 22 క్యారెట్ల ధర రూ.1,13,350 గా ఉంది.. కిలో వెండి ధర రూ.1,70,000 లుగా ఉంది.కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు

# ఇంట్లో నకిలీ నోట్లను ముద్రిస్తూ పట్టుబడితో జైలు శిక్ష ఎన్నేళ్లు




భోపాల్‌లో నకిలీ కరెన్సీకి సంబంధించి ఇటీవల ఒక పెద్ద విషయం బయటపడింది. నెలల తరబడి తన అద్దె గదిలో నకిలీ కరెన్సీని ముద్రిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. భోపాల్ పోలీసుల ప్రకారం.. పదవ తరగతి గ్రాడ్యుయేట్ అయిన వివేక్ యాదవ్ భోపాల్‌లోని తన అద్దె గదిలో నకిలీ కరెన్సీని ముద్రిస్తున్నాడు. ఉత్తరప్రదేశ్ నివాసి అయిన యాదవ్ ఇంట్లో నకిలీ కరెన్సీ కోసం పూర్తి సెటప్‌ను రూపొందించడానికి ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేసిన తన అనుభవాన్ని ఉపయోగించుకున్నాడు .పోలీసులు 428 నకిలీ 500 రూపాయల నోట్లు, ఒక కంప్యూటర్, ప్రింటర్, స్కానర్, దాదాపు 3 మిలియన్ల రూపాయల విలువైన నకిలీ నోట్లను ముద్రించడానికి ఉపయోగించే ముడి పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా ఇంట్లో నకిలీ నోట్లను ముద్రించడానికి ప్రయత్నిస్తే వారు ఎదుర్కొనే శిక్ష గురించి తెలుసుకుందాం. భోపాల్‌లో, శాంతి నగర్ మురికివాడ సమీపంలోని ఒక యువకుడు నకిలీ కరెన్సీని చలామణి చేస్తున్నాడని కొంతమంది అనుమానించారు. వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని పట్టుకున్నారు. తనిఖీలో భారీ ఎత్తున నకిలీ 500 రూపాయల నోట్లు బయటపడ్డాయి. గత ఏడాది కాలంగా వివేక్ నకిలీ కరెన్సీని చలామణి చేస్తున్నాడని దర్యాప్తులో తేలింది. అనుమానం రాకుండా ఉండటానికి అతను రోజుకు మూడు లేదా నాలుగు నోట్లను మాత్రమే ఖర్చు చేశాడు.ఇది కూడా చదవండి: %వాఎష్ట్రశీశ్రీ ఎశీశ్రీఱఋఎ%: ఇక్కడ రేపు పాఠశాలలకు సెలవు.. ముందస్తుగా అప్రమత్తం!ఇంట్లో నకిలీ నోట్లు ముద్రిస్తే శిక్ష ఏమిటి?భారతదేశంలో నకిలీ కరెన్సీని తయారు చేయడం లేదా ముద్రించడం తీవ్రమైన ఆర్థిక నేరంగా, జాతీయ భద్రతా నేరంగా పరిగణిస్తారు. అందువల్ల నకిలీ కరెన్సీకి శిక్ష చాలా కఠినమైనది. %జతీూజ% సెక్షన్ 178 ప్రకారం.. నకిలీ కరెన్సీని ముద్రించడం 10 సంవత్సరాల జైలు శిక్ష లేదా జీవిత ఖైదు విధించవచ్చు. జీవిత ఖైదుతో పాటు జరిమానా కూడా విధిస్తారు. నకిలీ కరెన్సీ నోటును నిజమైనదిగా కనిపించేలా తయారు చేసిన, ముద్రించిన లేదా మార్చిన ఎవరికైనా ఈ శిక్ష విధిస్తారు.నకిలీ కరెన్సీ నోట్లను ఉపయోగించినందుకు శిక్షసెక్షన్ 179 ప్రకారం, నకిలీ కరెన్సీ తయారీ పరికరాలను కలిగి ఉండటం ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా విధించవచ్చు. ప్రింటర్లు, ప్రత్యేక కాగితం, హాట్-ఫాయిల్స్, కరెన్సీ తయారీలో ఉపయోగించే డైస్ వంటి యంత్రాలను కలిగి ఉన్నవారు కూడా ఇందులో ఉన్నారు. అదేవిధంగా సెక్షన్ 180 ప్రకారం, తెలిసి నకిలీ కరెన్సీని ఉపయోగించడానికి లేదా చలామణి చేయడానికి ప్రయత్నించే ఎవరైనా ఏడు వరకు జైలు శిక్ష, జరిమానాను ఎదుర్కోవలసి ఉంటుంది.

## వారణాసి సినిమాకు ఎన్ని కోట్లు పారితోషికం తీసుకుంటుందో తెలుసా

చాలా సంవత్సరాల తర్వాత తిరిగి భారతీయ సినీప్రియుల ముందుకు రాబోతుంది గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా. ప్రస్తుతం ఆమె మహేష్ బాబు, రాజమౌళి కాంబోలో రాబోతున్న వారణాసి చిత్రంలో నటిస్తుంది. ఇటీవల ఈ మూవీ టైటిల్ రిలీజ్ వేడుకలో దేవకన్యలా మెరిచింది.ప్రస్తుతం టాలీవుడ్ అవైటెడ్ ఫిల్మ్ వారణాసి. దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమా కొన్ని నెలలుగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ సినిమాపై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది.ప్రస్తుతం టాలీవుడ్ అవైటెడ్ ఫిల్మ్ వారణాసి. దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమా కొన్ని నెలలుగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ సినిమాపై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది.ఈ చిత్రాన్ని 2027లో విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో ఇటీవల ఈ మూవీ టైటిల్, మహేష్ ఫస్ట్ లుక్ గ్లింప్స్ రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఈ మూవీపై మరింత హైప్ క్రియేట్ అయ్యింది. భారీ బడ్జెట్‌తో నిర్మించనున్న ఈ సినిమాలో పృథ్వీరాజ్ విలన్‌గా నటించనున్నారు.ఈ చిత్రాన్ని 2027లో విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో ఇటీవల ఈ మూవీ టైటిల్, మహేష్ ఫస్ట్ లుక్ గ్లింప్స్ రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఈ మూవీపై మరింత హైప్ క్రియేట్ అయ్యింది. భారీ బడ్జెట్‌తో నిర్మించనున్న ఈ సినిమాలో పృథ్వీరాజ్ విలన్‌గా నటించనున్నారు.ఈ చిత్రంలో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుంది. చాలా కాలం తర్వాత భారతీయ మూవీ లవర్స్ ముందుకు రాబోతుంది ఈ అమ్మడు. ఇదిలా ఉంటే.. ఈ సినిమాకు ప్రియాంక దాదాపు రూ.30 కోట్లు పారితోషికం తీసుకుంటుందట.ఈ చిత్రంలో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుంది. చాలా కాలం తర్వాత భారతీయ మూవీ లవర్స్ ముందుకు రాబోతుంది ఈ అమ్మడు. ఇదిలా ఉంటే.. ఈ సినిమాకు ప్రియాంక దాదాపు రూ.30 కోట్లు పారితోషికం తీసుకుం టుందట.ప్రస్తుతం ప్రియాంక చోప్రా భారతీయ సినిమాలో అత్యధిక పారితోషికం తీసుకుంటున్న నటిగా రికార్డు సృష్టించిందని అంటున్నారు. ఇటీవల జరిగిన టైటిల్ రిలీజ్ వేడుకలో తెల్ల లంగావోణిలో ట్రెడిషనల్ లుక్ లో దేవకన్యలా మెరిచింది. ప్రస్తుతం ప్రియాంక చోప్రా భారతీయ సినిమాలో అత్యధిక పారితోషికం తీసుకుంటున్న నటిగా రికార్డు సృష్టించిందని అంటున్నారు. ఇటీవల జరిగిన టైటిల్ రిలీజ్ వేడుకలో తెల్ల లంగావోణిలో ట్రెడిషనల్ లుక్ లో దేవకన్యలా మెరిచింది.సనిమాలో మందాకిని పాత్రలో కనిపించనుంది. అలాగే ఇటీవల విడుదలైన ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్ మరింత పవర్ ఫుల్ గా కనిపించింది. ఇక ఇటీవల జరిగిన గ్లోబ్ ట్రోటర్ వేడుకలో మరింత అందంతో కట్టిపడేసింది. సినిమాలో మందాకిని పాత్రలో కనిపించనుంది. అలాగే ఇటీవల విడుదలైన ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్ మరింత పవర్ ఫుల్ గా ఇక ఇటీవల జరిగిన గ్లోబ్ ట్రోటర్ వేడుకలో మరింత అందంతో కట్టిపడేసింది



## రామ్-భాగ్యశ్రీ ప్రేమ రూమర్‌లకు చెక్

టాలీవుడ్‌లో ఎనర్జిటిక్ స్టార్‌గా పేరొందిన రామ్ పోతినేని ప్రస్తుతం తన తాజా చిత్రం 'ఆంధ్రా కింగ్ తాలూకా' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాతో కొత్త అంచనాలు రేకెత్తిస్తున్నాడు. నవంబర్ 27న విడుదలకు సిద్ధమైన ఈ సినిమా రామ్ కెరీర్‌లో మరో కీలక అడుగుగా భావిస్తున్నారు. 'ఇస్మార్ట్ శంకర్' విజయానంతరం వేర్వేరు జానర్లలో ప్రయోగాలు చేస్తూ ముందుకు సాగుతున్న రామ్, ఈసారి మాస్‌తో పాటు ఎమోషన్ కలిసిన కథతో రాబోతున్నాడు. సినిమా రిలీజ్ సమీపిస్తున్న నేపథ్యంలో రామ్ వ్యక్తిగత జీవితం సోషల్ మీడియాలో పెద్ద చర్చగా మారింది.ముఖ్యంగా రామ్, హీరోయిన్ భాగ్యశ్రీ ప్రేమలో ఉన్నారని వార్తలు హల్‌చల్ చేశాయి. ఇద్దరూ ఒకే హెూటల్‌లో కనిపించినట్లు సోషల్ మీడియాలో పోస్ట్ అయిన ఫోటోలతో రూమర్‌లకు మరింత బలం చేకూరింది. అంతేకాక, సినిమాలోని "నువ్వుంటే చాలు" పాటను రామ్ స్వయంగా రాయడం, ఆ పాట భాగ్యశ్రీ కోసమే రాశాడన్న ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి.ఈ క్రమంలో రామ్ ఈ రూమర్‌లపై స్పష్టమైన సమాధానం ఇచ్చాడు. మేమిద్దరం ప్రేమలో ఉన్నామన్న వార్తల్లో ఒక్క శాతం నిజం లేదు. నేను రాసిన సాంగ్ టైమ్‌కు హీరోయిన్ కూడా ఫైనల్ కాలేదు. కాబట్టి చూడని అమ్మాయి కోసం ఎలా పాట రాస్తాను? అని రామ్ ప్రశ్నించాడు.అలాగే, ప్రస్తుతం ప్రేమపై ఎలాంటి ఇంట్రస్ట్ లేదు. ఎవరి మీదా ఆ ఫీలింగ్ కూడా లేదు అని చెప్పి ప్రేమ, పెళ్లి గాసిప్‌లకు పూర్తిగా చెక్ పెట్టేశారు. రామ్ క్లారిటీ ఇచ్చినప్పటికీ సోషల్ మీడియాలో అభిమానులు మాత్రం సరదాగా స్పందిస్తున్నారు. "వయసు పెరుగుతోంది రామ్%ో% ఇంకెప్పుడు పెళ్లి?", హీరోయిన్స్‌తో రూమర్ వచ్చినప్పుడల్లా ఎందుకు డినై చేస్తున్నావ్?" అంటూ జోకులు చేస్తున్నారు. కొంతకాలంగా హిట్ కోసం ఎదురుచూస్తున్న రామ్, ఈ చిత్రంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాడు. ప్రమోషన్స్‌లో రామ్ చూపిస్తున్న ఎనర్జీ, సినిమా టీం క్రియేట్ చేస్తున్న బజ్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు పెంచుతోంది.




## రెండే రెండు సినిమాలు హిట్

ముట్టుకుంటే కందిపోతుందేమో అనేలా ఉండే భామ.. గ్లామర్ ఒలకబోయడంలోనూ ముందుంటుంది.. చేసిన సినిమాలు బ్లాక్ బస్టర్ అయ్యాయి కూడా కానీ.. ఊహించని విధంగా సినిమాలకు గ్యాప్ ఇచ్చింది..ఇప్పుడు అవకాశాలు లేక సినిమాలకు గుడ్ బై చెప్పేసింది. రెండు పెద్ద హిట్స్ పడ్డాయి కానీ ఆతర్వాత అవకాశాలు అందుకోలేకపోయింది. ఇండస్ట్రీలో చాలా మంది భామలు కొన్ని సినిమాలకే పరిమితం అవుతున్నారు. ముట్టుకుంటే కందిపోతుందేమో అనేలా ఉండే భామ.. గ్లామర్ ఒలకబోయడంలోనూ ముందుంటుంది.. చేసిన సినిమాలు బ్లాక్ బస్టర్ అయ్యాయి కూడా కానీ.. ఊహించని విధంగా సినిమాలకు గ్యాప్ ఇచ్చింది..ఇప్పుడు అవకాశాలు లేక సినిమాలకు గుడ్ బై చెప్పేసింది. రెండు పెద్ద హిట్స్ పడ్డాయి కానీ ఆతర్వాత అవకాశాలు అందుకోలేకపోయింది. ఇండస్ట్రీలో చాలా మంది భామలు కొన్ని సినిమాలకే పరిమితం అవుతున్నారు. ముట్టుకుంటే కందిపోతుందేమో అనేలా ఉండే భామ.. గ్లామర్ ఒలకబోయడంలోనూ ముందుంటుంది.. చేసిన సినిమాలు బ్లాక్ బస్టర్ అయ్యాయి కూడా కానీ.. ఊహించని విధంగా సినిమాలకు గ్యాప్ ఇచ్చింది..ఇప్పుడు అవకాశాలు లేక సినిమాలకు గుడ్ బై చెప్పేసింది. రెండు పెద్ద హిట్స్ పడ్డాయి కానీ ఆతర్వాత అవకాశాలు అందుకోలేకపోయింది. ఇండస్ట్రీలో చాలా మంది భామలు కొన్ని సినిమాలకే పరిమితం అవుతున్నారు. వరుసగా సినిమాలు చేసి మెప్పించినా కూడా ఆతర్వాత ఊహించని విధంగా సినిమాలకు గుడ్ బై చెప్పేస్తున్నారు కొందరు. చాలా మంది పెళ్లి చేసుకొని నటనకు గుడ్ బై చెప్పేశారు. కానీ ఇంకొంతమంది ఆఫర్స్ లేక సతమతం అవుతున్నారు. ఇక అలాంటి వారిలో ఈ భామ ఒకరు. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. అలాగే మొదటి సినిమాతోనే కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ గా మారిపోయింది.వరుసగా సినిమాలు చేసి మెప్పించినా కూడా ఆతర్వాత ఊహించని విధంగా సినిమాలకు గుడ్ బై చెప్పేస్తున్నారు కొందరు. చాలా మంది పెళ్లి చేసుకొని నటనకు గుడ్ బై చెప్పేశారు. కానీ ఇంకొంతమంది ఆఫర్స్ లేక సతమతం అవుతున్నారు. ఇక అలాంటి వారిలో ఈ భామ ఒకరు. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. అలాగే మొదటి సినిమాతోనే కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ గా మారిపోయింది. పై ఫొటోలో ఉన్న ముద్దుగుమ్మ ఎవరో కాదు.. జూనియర్ ఐశ్వర్య రాయ్ గా క్రేజ్ తెచ్చుకున్న స్నేహాఉల్లాల్. 2007లో ఉల్లాసంగా ఉత్సాహంగా సినిమాతో టాలీవుడ్ లోకి అడుగు పెట్టిందీ అందాల తార. ఫస్ట్ మూవీతోనే అందం, అభినయంతో మెప్పించింది. ముఖ్యంగా యూత్ లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ముఖ్యంగా తన నీలికళ్లతో ఐశ్వర్యను గుర్తు చేస్తూ కుర్రకారును ఆగం చేసింది. పై ఫొటోలో ఉన్న ముద్దుగుమ్మ ఎవరో కాదు.. జూనియర్ ఐశ్వర్య రాయ్ గా క్రేజ్ తెచ్చుకున్న స్నేహాఉల్లాల్. 2007లో ఉల్లాసంగా ఉత్సాహంగా సినిమాతో టాలీవుడ్ లోకి అడుగు పెట్టిందీ అందాల తార. ఫస్ట్ మూవీతోనే అందం, అభినయంతో మెప్పించింది. ముఖ్యంగా యూత్ లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ముఖ్యంగా తన నీలికళ్లతో ఐశ్వర్యను గుర్తు చేస్తూ కుర్రకారును ఆగం చేసింది.ఆ తర్వాత కరెంట్ మూవీలో యంగ్ హీరో సుశాంత్ తో జతకట్టింది. ఈ సినిమా కూడా యూత్ ను బాగానే ఆకట్టుకుంది. అలాగే నందమూరి బాలకృష్ణ నటించిన సింహా సినిమాలోనూ హీరోయిన్ గా మెరిసింది. అయితే ఈ సినిమాల తర్వాత స్నేహ ఉల్లాల్ కు సినిమా అవకాశాలు కనుమరుగైపోయాయి. వరుడు, అలా మొదలైంది సినిమాల్లో క్యామియో రోల్స్ కే పరిమితమైంది.ఆ తర్వాత కరెంట్ మూవీలో యంగ్ హీరో సుశాంత్ తో జతకట్టింది. ఈ సినిమా కూడా యూత్ ను బాగానే ఆకట్టుకుంది. అలాగే నందమూరి బాలకృష్ణ నటించిన సింహా సినిమాలోనూ హీరోయిన్ గా మెరిసింది. అయితే ఈ సినిమాల తర్వాత స్నేహ ఉల్లాల్ కు సినిమా అవకాశాలు కనుమరుగైపోయాయి. వరుడు, అలా మొదలైంది సినిమాల్లో క్యామియో రోల్స్ కే పరిమితమైంది.లా గ్యాప్ తర్వాత అల్లరి నరేష్ తో కలిసి నటించిన మడత కాజా సినిమా కూడా పరాజయం పాలైంది. అలాగే యాక్షన్ త్రీడీ, అంతా నీమాయలోనే సినిమాల్లో మెరిసినా అవి కూడా ఫ్లాఫ్ లుగానే మిగిలిపోయాయి. కన్నడ, హిందీ సినిమాల్లోనూ అదృష్టం పరీక్షించుకున్నా స్టార్ హీరోయిన్ మాత్రం కాలేకపోయింది. చివరిసారిగా 2022లో లవ్యూ లోక్ తంత్ర అనే హిందీ సినిమాలో నటించింది స్నేహ ఉల్లాల్. చాలా గ్యాప్ తర్వాత అల్లరి నరేష్ తో కలిసి నటించిన మడత కాజా సినిమా కూడా పరాజయం పాలైంది. అలాగే యాక్షన్ త్రీడీ, అంతా నీమాయలోనే సినిమాల్లో మెరిసినా అవి కూడా ఫ్లాఫ్ లుగానే మిగిలిపోయాయి. కన్నడ, హిందీ సినిమాల్లోనూ అదృష్టం స్టార్ హీరోయిన్ మాత్రం కాలేకపోయింది. చివరిసారిగా 2022లో లవ్యూ లోక్ తంత్ర అనే హిందీ సినిమాలో నటించింది స్నేహ ఉల్లాల్.



## చాలా ట్యాలెంటెడ్ దేశానికి పనికొస్తాడు






మొత్తానికి ఐ-బొమ్మ ఆగడాలకు తెరపడింది. పైరసీ చేస్తూ తెలుగు సిని మా నిర్మాతలకు వేలాది కోట్ల నష్టం కలిగించిన పైరసీ కింగ్ పిన్ ఇమ్మిడి రవి పోలీసులకు పట్టుబడ్డాడు. అతనితోనే ఐ బొమ్మ, బప్పం టీవీ వెబ్ సైట్లను క్లోజ్ చేయించారు. దీంతో ఇండియాలో ఐ బొమ్మ, బప్పం టీవీ పైరసీ ఆగడాలకు ఎండ్ కార్డ్ పడినట్టేనని తెలుస్తోంది. 'ఇటీవల మా గురించి వినే ఉంటారు. మొదటి నుంచి మీరు మా విశ్వసనీయ అభిమానిగా ఉన్నారు. ఏదేమైనా.. మా సేవలను దేశంలో శాశ్వతంగా నిలిపేస్తున్నాం. మా సేవలను నిలిపివేస్తున్నందుకు చింతిస్తున్నాం.. అందుకు క్షమాపణలు కోరుతున్నాం' అంటూ ఐ-బొమ్మ వెబ్ సైట్ లో ఆఖరిగా ఒక సందేశం విడుదల చేసింది.ఇదిలా ఉంటే పైరసీ కింగ్ పిన్ ఇమ్మిడి రవి అరెస్టుపై సినీ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నాగార్జున, ఎస్ ఎస్ రాజమౌళి తదితర సినీ ప్రముఖులు ఈ విషయంలో హైదరాబాద్ పోలీసులపై ప్రశంసలు కురిపించాడు. అయితే ఇదే సమయంలో ప్రముఖ నటుడు శివాజీ ఇమ్మిడి రవి అరెస్టుపై భిన్నంగా స్పందించారు.'ఆదేవడో ఒకడు ఉన్నాడు(ఐబొమ్మ రవి). ఈరోజు ప్రెస్ మీట్ పెట్టారు.. వాడి గురించి. వాడేంటండీ బాబు..వాడికేదో బాధ ఉంది. ఆ అబ్బాయి చాలా మంచి హ్యాకర్ అని విన్నాను. మొత్తానికి పట్టేశారు వాడిని. కానీ అతన్ని మంచికి వాడుకోవాలని కోరుకుంటున్నాను. వాడు దేశానికి ఉపయోగపడే మనిషిగా మారితే బాగుంటుంది. కనీసం ఇక నుంచి అయినా మారతాడు అనుకుంటున్నాను. ట్యాలెంట్ ఎవరి సొత్తు కాదని అతను ప్రూవ్ చేశాడు. చేసింది దుర్మార్గమైన పనే అయినప్పటికీ.. అతను చేసిన పని గురించి వింటుంటే.. కచ్చితంగా అతను దేశానికి పనికొస్తాడు కదా అనిపిస్తుంది. కచ్చితంగా సెక్యూరిటీ సిస్టమ్స్ లో వాడుకోవచ్చు. బహుశా తెలిసీ తెలియని వయసు. డబ్బు లేని పరిస్థితి అయ్యుండొచ్చు. ఇవన్నీ అతన్ని వెంటాడి.. చాలా మందిని ఇబ్బంది పెట్టాడు. తనకు తెలియదు.. చాలా మందికి ఉపయోగపడుతున్నాను అనుకున్నాడు కానీ.. మనకంటూ ఒక రాజ్యాంగం, దానికి లోబడి అందరం బ్రతకాలి కాబట్టి.. దాన్ని వదిలేశాడు. ఇక నుంచి అయినా అతను మారాలని కోరుకుంటున్నాను' అని శివాజీ. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

## బాలకృష్ణ - గోపీచంద్ మలినేని చిత్రంలో నయనతార




నటసింహం నందమూరి బాలకృష్ణ, దర్శకుడు గోపీచంద్ మలినేనిల హిట్ కాంబినేషన్ మరోసారి రిపీట్ కాబోతుంది. బ్లాక్‌బస్టర్ చిత్రం 'వీర సింహా రెడ్డి' ఘన విజయం తర్వాత ఈ ఇద్దరూ కలిసి రెండో చిత్రం చేయబోతున్న విషయం తెలిసిందే. ఎన్‌బీకే111 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్ నవంబర్ 26న పూజ కార్యక్రమాలు జరుపుకోబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి కథానాయికను పరిచయం చేశారు మేకర్స్. ఈ సినిమాలో హీరోయిన్‌గా తమిళ బ్యూటీ నయనతార నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా స్పెషల్ వీడియోను పంచుకుంది. గతంలో వీరిద్దరూ 'సింహా', 'శ్రీరామ రాజ్యం', 'జై సింహా' వంటి విజయవంతమైన చిత్రాల్లో కలిసి నటించారు. దీంతో ఇప్పుడు నాలుగోసారి ఈ జంట జోడి కట్టబోతుంది.ఇది చరిత్ర, వర్తమానం మేళవింపుగా సాగే ఒక శక్తిమంతమైన యాక్షన్ డ్రామాగా రూపొందనుంది. ఇందులో బాలకృష్ణ రెండు విభిన్న కోణాల్లో కనిపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా ఒక పాత్రలో రాజుగా అలరించనున్నారని సమాచారం. ఈ పాత్ర బాలయ్య అభిమానులకు పెద్ద విందు కానుంది. ఈ భారీ యాక్షన్ డ్రామాను వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు.

## 71వ ఎపిసోడ్‌లో నామినేషన్ల హీట్



బిగ్ బాస్ తెలుగు సీజన్ 9లో సోమవారం ప్రసారమైన 71వ ఎపిసోడ్ నామినేషన్ హీట్‌తో వేడెక్కింది. ఈసారి నామినేషన్ల ఫార్మాట్‌లో ట్విస్ట్ పెట్టిన బిగ్ బాస్, కెప్టెన్ తనూజ నిర్ణయం ప్రకారం కొందరు సభ్యులకు ఇద్దరిని, మరికొందరికి ఒక్కరిని మాత్రమే నామినేట్ చేసే అవకాశం ఇచ్చారు. ఈ ప్రక్రియలో ఇమ్మాన్యుయెల్, డీమాన్ పవన్, రీతూ, భరణిలకు ఇద్దరిని నామినేట్ చేసే అవకాశం లభించింది. నామినేషన్ ప్రక్రియలో ఎక్కువగా రీతూ పేరు వినిపించగా, పవన్, కళ్యాణ్, భరణి, ఇమ్మాన్యుయెల్ వంటి హౌజ్‌మేట్స్ కూడా టార్గెట్ అయ్యారు.డీమాన్ పవన్ %-% రీతూ, కళ్యాణ్‌లని టార్గెట్ చేయగా, భరణి %-% రీతూ, ఇమ్మాన్యుయెల్, ఇమ్మాన్యుయెల్ %-% భరణి, రీతూ, కళ్యాణ్ %-% డీమాన్ పవన్, సంజనా %-% కళ్యాణ్, రీతూ %-% దివ్య, సంజనా, సుమన్ %-% కళ్యాణ్,దివ్య %-% రీతూ, భరణి %-% ఇమ్మాన్యుయెల్ ఘర్షణలని నామినేట్ చేశారు. నామినేషన్ల తరువాత హౌజ్‌లో ఉద్రిక్తత పెరిగింది. భరణి, ఇమ్మాన్యుయెల్‌ల మధ్య మాటల యుద్ధం చెలరేగింది. ఎప్పుడూ కూల్‌గా ఉండే భరణి ఈసారి ఆగ్రహంతో ముందుకు రావడం హౌజ్‌లోని టెన్షన్ ను మరింత పెంచింది. ఇక రీతూ %-% పవన్ మధ్య జరిగిన వాదనలు హౌజ్ వాతావరణాన్ని మరింత హీటెక్కించాయి. భావోద్వేగాలకు లోనైన రీతూ చివరకు కన్నీళ్లు పెట్టుకుంది. పవన్, కళ్యాణ్ మధ్య కూడా ఘర్షణ చోటుచేసుకుంది. అదే సమయంలో దివ్య %-% రీతూ ఒకరిపై ఒకరు మాటల తూటాలు పేల్చుకున్నారు.కమాండర్ టాస్క్‌లో పవన్ తనూజను వెనుక నుంచి తాకిన ఘటనపై కళ్యాణ్.. పవన్‌పై అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఈ విషయంలో తప్పు తనూజదేనని కళ్యాణ్ నేరుగా చెప్పడం హౌజ్‌లో మరో వివాదాన్ని రేపింది. తనూజ దీంతో షాక్‌కు గురైంది.మొత్తంగా చూస్తే.. ఈ వారం నామినేట్ అయిన సభ్యులు .. రీతూ, భరణి, ఇమ్మాన్యుయెల్, కళ్యాణ్, దివ్య, సంజనా, డీమాన్ పవన్. కెప్టెన్ తనూజ తన పవర్‌ను ఉపయోగించి రీతూని నామినేషన్ నుంచి సేవ్ చేసింది. టవర్ స్ట్రైట్ గా ఉండాలని ముందు చెప్పలేదు అని సుమన్ అడగ్గా.. అడిగిన దానికి సమాధానం చెప్పకుండా ఏదేదో పిచ్చి పిచ్చి రీజన్స్ చెప్పాడు కళ్యాణ్. దీంతో సుమన్ సుమన్ శెట్టి మీదకు వెళ్లాడు కళ్యాణ్. దీంతో వేలు దించూ.. ఆ వేలు కిందికి దించూ అంటూ సీరియస్ అయ్యాడు సుమన్. వేలు నీవైపు చూపించడం లేదు.. అని కళ్యాణ్ చెప్పడంతో.. నా వైపు చూపించావ్ కాబట్టే చెప్తున్నా.. అంటూ ఆవేశంగా వెళ్లి కళ్యాణ్ కుండ బద్దలు కొట్టాడు.. సుమన్ శెట్టి ఆవేశం చూసి బిత్తరపోయారు అంతా.ఇక బిగ్ బాస్ పాటలు పాడొద్దని హెచ్చరించినా, రీతూ, దివ్య, కళ్యాణ్ పాటలు పాడటంతో కళ్యాణ్‌కు బాత్‌రూం క్లీనింగ్ పనిష్‌మెంట్ పడింది. రీతూ, దివ్య బాయ్స్‌గా మారి ఇమ్మాన్యుయెల్‌ను ఆటపట్టించడం హైలైట్. ఇద్దరూ కలిసి 'హగ్' కామెడీతో ఇమ్మాన్యుయెల్‌ను నలిపేసి హౌజ్‌లో నవ్వులు పూయించారు. తర్వాత కళ్యాణ్‌ను ఫన్‌లోకి లాగడంతో ఎంటర్‌టైనింగ్‌గా సాగింది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794